ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ఉదయం ★★ Telephone: 1543

చందాలేట్లు

	పోస్టు ద్వారా	పోస్టు ద్వారా
	రు. ప. పై	రు. ప. పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రెస్ బ్లాకులు
ఆటోన్, లైన్ బ్లాకులు
సులభంలో చేయివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

120566

సంపుటి 5 : : సంచిక 42 | విజయవాడ, ఆగస్టు 11, 1964 మంగళవారం | 6 పేజీలు : : 8 పైసలు

సైప్రస్‌పై తిరిగి టర్కిష్ జెట్ విమానాల దాడులు

సేనలు దిగినట్టుగా వచ్చిన తొలి వార్తలు నిరాధారమైనవని ఖండన

రష్యా సైనిక జోక్యాన్ని ప్రెసిడెంట్ మకారియోస్ కోరనున్నట్టు వాషింగ్టన్‌లో వెల్లడి

ఏథెన్స్, ఆగస్టు 10—

సైప్రస్‌లోని క్రిసోఫి ప్రాంతంలోగల పోలిస్ గ్రామంపై నేడు స్థానిక కాలమానంప్రకారం 9-10 గంటలకు రెండు టర్కిష్ జెట్ విమానాలు బాంబుల వర్షం కురిపించినవని గ్రీక్ విదేశాంగ మంత్రి శ్రీ స్టాల్‌రాస్ కాస్టో పౌలస్ ప్రకటించారు.

మాన్‌సౌరా రంగంలో గ్రీక్ సైప్రియట్ దళాలు తమ దాడులను తిరిగి ప్రారంభించినవని టర్కీనుంచి వచ్చిన వార్తలను శ్రీ కాస్టో పౌలస్ నిర్ద్వంద్వంగా ఖండించారు.

గ్రీసు విదేశాంగ మంత్రి తక్షణమే టర్కిష్ రాయబారి శ్రీ ఎన్. వి. ఇల్కిన్‌ను ఏథెన్స్‌కు పిలిపించి, యుద్ధ విరమణ చేయవలసిందిగా అన్ని పక్షాలకు విజ్ఞప్తి చేస్తూ, భద్రతామండలం తీసికొన్న నిర్ణయాన్ని, టర్కీ ఉల్లంఘించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసికొనివెళ్లారు.

ఈ వార్తలను తాను నమ్మజాలనని, తమ ప్రభుత్వం నుంచి సమాచారాన్ని తాను వెంటనే కోరగలవని టర్కీకు రాయబారి చెప్పారు.

టర్కీ రాయబారితో విదేశాంగ మంత్రి సమావేశం జరిగిన తర్వాత గ్రీక్ ప్రభుత్వం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, టర్కీ దురాక్రమణ చర్యలు కొనసాగిన పక్షంలో తమకు అత్యవసర పరిస్థితిలో వ్యవహరించే స్వేచ్ఛ సైప్రియట్ ప్రభుత్వానికి వుండగలదని తెలిపారు.

దాడులు జరిగిన పక్షంలో గ్రీస్ ఆత్మరక్షణకు ప్రయత్నించగలదని గ్రీక్ ప్రభుత్వం ప్రకటించింది.

సైప్రస్‌లో టర్కిష్ సేనల ప్రవేశం?

నికోసియా, ఆగస్టు 10—సైప్రస్ వాయవ్య ప్రాంతంలోని మాన్‌సౌరా అఖాతంలో నిన్నరాత్రి రెండు టర్కిష్ యుద్ధ నౌకలు సేవలను, ఆయుధ సామగ్రిని దించినవని సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఇక్కడ ప్రకటించారు.

టర్కిష్ సేనలు తమ భూభాగంలో ప్రవేశించడంతో ఉత్పన్నమైన పరిస్థితిని చర్చించడానికి భద్రతా సంఘాన్ని వెంటనే సమావేశపరచాలని న్యూయార్క్‌లోని సైప్రస్ ప్రతినిధి కోరారు.

మాన్‌సౌరా అఖాతంలో నాలుగు డిస్ట్రాయర్లు వున్నవని, అందులో రెండు టర్కిష్ సైప్రియట్ గ్రామమయిన కొక్కినాకు సేవలను, ఆయుధ సామగ్రిని చేరవేస్తున్నవని సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి తన ప్రకటనలో వివరించారు.

అంతకు ముందు ఐక్యరాజ్యసమితి ప్రతినిధి ఒక ప్రకటన చేస్తూ నిన్న కొక్కినాలో తీవ్రమయిన పోరాటం జరిగిందని తెలియజేశారు.

ఈ ప్రాంతంలో కదలిన మూడు రోజులుగా గ్రీక్, టర్కిష్ సైప్రియట్ల మధ్య తీవ్రమైన పోరాటాలు కొనసాగుతున్నవని అయన అన్నారు.

ఆ జిల్లాలోని మిగిలిన అన్ని గ్రామాలను టర్కిష్ సైప్రియట్లు కోల్పోయారని ఆయన చెప్పారు.

సైప్రస్‌పై విమాన దాడులను నిలిపివేసి, ఇలాప్రయోగానికి స్వస్తి చెప్పవలసిందిగా నిన్న సాయంకాలం భద్రతా సంఘం విజ్ఞప్తి చేసినప్పటికీ, దాన్ని టర్కీ తిరస్కరించి, కొత్త దురాక్రమణ చర్యలను కొనసాగిస్తున్నదని సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి అరోపించారు.

మాన్‌సౌరా అఖాతంలో నాలుగు టర్కిష్ డిస్ట్రాయర్లు ప్రవేశించినవన్న వార్తను సమితి ప్రతినిధి ఇంతవరకు ధ్రువపరచలేదు.

అంతకు కొక్కినా సమీపాన కోస్తా ప్రాంతంలో టర్కిష్ సైనికులు కనిపించిందన్న విషయాన్ని గురించి సర్వత్రా జరగనున్నదని సమితి స్పెషల్ రాయబారి బర్నెల్ డాన్స్ పెరగ్ ఈవరకే ఆ ప్రాంతానికి వెళ్ళినట్టు సమితి ప్రతినిధి తెలియజేశారు.

టర్కీ ఖండన

అంకారా, ఆగస్టు 10—సైప్రస్ కోస్తాపై టర్కిష్ యుద్ధనౌక దాడులు జరగాన్ని నిలిపివేయాలని అంకారా వార్తలను నిన్నరాత్రి టర్కీ ప్రభుత్వ ప్రతినిధి నిర్ద్వంద్వంగా ఖండించారు:

గ్రీక్ మంత్రి ప్రకటన

ఏథెన్స్, ఆగస్టు 10—వాయవ్య సైప్రస్‌లోని కొక్కినా వద్ద టర్కిష్ సేనలు దిగినవన్న వార్తలు నిజం కావని గ్రీక్ విదేశాంగ మంత్రి శ్రీ స్టావ్‌రోస్ కాస్టోపౌలస్ నే డిక్కడ ప్రకటించారు.

అయితే టర్కిష్ యుద్ధ నౌకలు సైప్రస్ ప్రాంతీయ జలాలలో ప్రవేశించినవని, తత్ఫలితంగా సైప్రస్ రిపబ్లిక్‌కు ముప్పు వాటిల్లినదని ఆయన పేర్కొన్నారు.

సైప్రస్ జలాలలో టర్కిష్ నౌకలు ప్రవేశించడం వల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి పరిశీలించడానికి భద్రతా సంఘాన్ని తక్షణమే సమావేశపరచాలన్న తన అభ్యర్థనను ఉపసంహరించుకొనవలసిందిగా సమితిలోని తమ ప్రతినిధికి ఆదేశించినట్టు కూడా శ్రీ కాస్టోపౌలస్ ప్రకటించాడు.

సైప్రస్ అభ్యర్థన

న్యూయార్క్, ఆగస్టు 10—టర్కిష్ సేనలు సైప్రస్‌లో ప్రవేశించినవని నికోసియా నుంచి వార్తలు అందగానే భద్రతా సంఘాన్ని తిరిగి వెంటనే సమావేశపరచవలసిందిగా నిన్న రాత్రి సైప్రస్ అభ్యర్థించింది.

సైప్రస్ అభ్యర్థనపై భద్రతా సంఘాన్ని తిరిగి సమావేశపరిచిన పక్షంలో సైప్రస్‌పై 24 గంటల లోపల జరిగిన అత్యవసర సమావేశాలలో ఇది మూడవది కాగలదు.

కల్లోలితమైన సైప్రస్‌లో టర్కిష్ సేనలు ప్రవేశించినవన్న వార్తలను పునస్కరించుకొని భద్రతాసంఘం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా గ్రీక్ ప్రతినిధికూడా కోరారు. కాని ఈ వార్తలను ఖండించడంతో గ్రీస్ తన విజ్ఞప్తిని ఉపసంహరించుకొన్నది.

నేటిలోగా భద్రతా సంఘం సమావేశాన్ని తిరిగి ఏర్పాటు చేయకపోవచ్చునని అధికార ప్రతినిధి ఒకరు సూచించారు.

పరిస్థితిని తిరిగి పరిశీలించబోయే ముందు సైప్రస్‌లోని సమితి శాంతిదళం అధికారుల నుంచి పూర్తి వివరాలను సేకరించాలని సభ్య దేశాలు కోరుతున్నవి.

సైప్రస్ అభ్యర్థన విషయమై సభ్య దేశాలతో సంప్రతింపులు జరుపుచున్నట్టు భద్రతా సంఘం అధ్యక్షుని ప్రతినిధి తెలియజేశారు.

లండన్, ఆగస్టు 10—సైప్రస్‌లో టర్కిష్ సేనలు ప్రవేశించినవన్న వార్తను ఖండించడంతో భద్రతా సంఘాన్ని వెంటనే సమావేశ పరచాలన్న తన అభ్యర్థనను నిన్నరాత్రి సైప్రస్ ఉపసంహరించుకొన్నదని తెలుస్తున్నది.

ముందుగా గ్రీస్ తన విజ్ఞప్తిని రద్దుచేసికొన్నదని, తర్వాత సైప్రియట్ ప్రతినిధి శ్రీ బెనాస్‌రోపిడెస్ కూడా తన దరఖాస్తును ఉపసంహరించుకొన్నారని తెలియవచ్చింది.

టర్కిష్ విమాన దాడులు

నికోసియా, ఆగస్టు 10—ఉత్తర సైప్రస్‌లోని టిల్లిరియా ప్రాంతంపై టర్కిష్ విమానాలు, యుద్ధ నౌక ఒకేసారి దాడి జరిపినట్టు నిన్న రాత్రి ఇక్కడ సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు.

టర్కిష్ యుద్ధ విమానాలు యుద్ధ నౌక కూడా బాంబుల వర్షం కురిపించినవని, ఆ ప్రాంతంలో అగ్నిజ్వాలలు మిన్నంటుతున్నవని ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

టర్కిష్ సేనలు దాడులలో సర్వవినాశం చేయగల బాంబులను ఉపయోగిస్తున్నవని ఆయన అన్నారు.

ఈ సంఘటనలు జరిగిన వన్న సమాచారం తమకు అందలేదని సమితి సైనికాధికారులు ప్రకటించారు.

సైప్రస్‌లో వర్ణ కలహాలు

నికోసియా, ఆగస్టు 10—గ్రీక్ సైప్రియట్లకు టర్కిష్ సైప్రియట్లకు మధ్య నిన్న రాత్రి నికోసియాలో పోరాటం చెలరేగింది.

నికోసియాలోని ఈశాన్య ప్రాంతంలో ఈ పోరాటం ప్రారంభమైంది.

ఈ యుద్ధంలో ఆటోమాటిక్ ఆయుధాలను ఉపయోగిస్తున్నారు

ఈ పోరాటాన్ని నిరోధించడానికి సమితి దళాలకు చెందిన చేక్ సేనలను వెంటనే కల్లోలిత ప్రాంతానికి పంపాడు.

కొక్కినా చుట్టూ పోరాటం విరమణ

సైప్రస్ కోస్తా ప్రాంతంలో టర్కిష్ సైప్రియట్ల ఆధీనంలోగల తుదిస్థావరమయిన కొక్కినా చుట్టూ నిన్నరాత్రి పోరాటం నిలిచిపోయింది.

నిన్న ఉదయం పోరాటం జరిగి నప్పుడు కొక్కినా నుంచి శరణార్థులుగా వచ్చిన 150 మంది స్త్రీలు పిల్లలు తిరిగి తమ ప్రదేశాలకు వెళ్ళడానికి సమితి రక్షణ కోరారు.

(మిగతా 2 వ పేజీలో)



ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి దేశంలో ఆహార పరిస్థితివిగురించి ఈనెల 7 వ తేదీన న్యూఢిల్లీలో ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరుపుతున్న దృశ్యం

ప్రతిపక్షాల నాయకులతో ప్రధాని చర్చ

పి. ఆర్. ఓ గా సందా నారాయణప్ప ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10— ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ రిటర్నింగ్ ఆఫీసర్‌గా శ్రీ సందా నారాయణప్ప నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ నారాయణప్ప పేరును శ్రీ కృష్ణం రాజు బహదూర్ సూచించారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘానికి ఈ క్రింది వారిని సభ్యులుగా ఎన్నుకొన్నారు: శ్రీయుతులు పి. వి. జి. రాజు, తోట రామస్వామి, అలపాటి వెంకట్రామయ్య, ఎ. సి. సుబ్బారెడ్డి, ఎస్. రామచంద్రారెడ్డి, వి. బి. రాజు, మీర్ అహమ్మద్ అలీఖాన్, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీమతి వి. రుక్మిణమ్మ.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ కమిటీ ఎక్స్ అఫీషియో సభ్యులుగా వుంటారు.

ప్రదేశ్ సివిల్ బోర్డుకు ఈ క్రింది వారు ఎన్నికైనారు:

శ్రీయుతులు జె. వి. నరసింగరావు, బి.వి. గురుమూర్తి, నర్సారెడ్డి సుబ్బారెడ్డి, వి. సి. శేషరావు, అల్లూరి బాపిరాజు, బి. రాజగోపాలరావు, శ్రీమతి కుముదినీదేవి.

ఈ పేర్లను శ్రీ చొక్కారావు ప్రతిపాదించారు.

ప్రదేశ్ కాంగ్రెసు వలంటీర్ బోర్డుకు సభ్యులను నామినేట్ చేసే అధికారాన్ని ఈ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డికి ఇచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ తిమ్మారెడ్డి ఎన్నిక

ఏకగ్రీవంగా ఎన్నికైన నాయకునికి శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతుల అభినందన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 10—

శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేటి మధ్యాహ్నం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శాసన మండలి అధ్యక్షులుగా ఎన్నికైన కారణంగా తమ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవికి రాజీనామా చేయడంవల్ల ఈ ఎన్నిక జరగవలసివచ్చింది.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ తిమ్మారెడ్డిని పలువురు అభినందించారు. మొన్న మార్చి నెలలో జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలలో శ్రీ తిమ్మారెడ్డి సీనియర్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు

నేటి ఉదయం జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య రాజీనామాను ఆమోదించారు.

శ్రీ తిమ్మారెడ్డిని కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు అభినందించారు.

ఈ సందర్భంలో ప్రకాశం హాలులో జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశానికి ఉపాధ్యక్షులు శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహించారు.

శ్రీ తిమ్మారెడ్డి పేరును రాష్ట్ర వర్కింగ్ కమిటీ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రతిపాదించారు. రాష్ట్ర మాజీ విద్యామంత్రి శ్రీ ఎమ్. వి. ఎస్. పట్టాభి రామారావు బలపరచారు.

ఇంతకు పూర్వం ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నీలం సిద్ధారెడ్డి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య రాజీనామా పత్రాన్ని చదివారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య రాజీనామాను ఆమోదించాలని కార్య వర్గం సర్వసభ్య సమావేశానికి సిఫారసు చేసినదని శ్రీ వి. బి. రాజు తెలియజేశారు.

అయన స్థానంలో కొత్త అధ్యక్షుని ఎన్నుకోవలసి వున్నదని అన్నారు.

అయన అధ్యక్ష పదవికి పేరును సూచించవలసినదిగా కోరారు.

శ్రీ తిమ్మారెడ్డి పేరు ఒక్కటే సూచించడం జరిగింది. ఇతర నామినేషన్లు లేని కారణంగా శ్రీ తిమ్మారెడ్డి ఏకగ్రీవంగా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయినట్టు శ్రీ వి. బి. రాజు ప్రకటించారు. శ్రీ వి. బి. రాజు ఈ ప్రకటన చేస్తుండగా హర్షధ్వానాలతో హాలంతా ప్రతిధ్వనించింది.

నవభారత నిర్మాణం పట్ల ప్రసంగిస్తూ పెక్కు విషయాలలో ఆంధ్రదేశం సంతోషం తెలియజేస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించినది.

సంతాప తీర్మానాన్ని అధ్యక్ష స్థానంలో వున్న శ్రీ వి. బి. రాజు ప్రతిపాదించారు. తీర్మాన పాఠాన్ని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ విజయ భాస్కరరెడ్డి చదివారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గంలో ఖాళీగా వున్న నాలుగు స్థానాలను భర్తీచేసే అధికారాన్ని వి. వి. సి. నేడు శ్రీ తిమ్మారెడ్డికి అప్పగించింది.

కొత్త నియమావళిని అనుసరించి వి. వి. సి. నియోజక వర్గాలను పునర్వ్యవస్థీకరించే అధికారాన్ని కూడా శ్రీ తిమ్మారెడ్డికి ఇచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ పి. తిమ్మారెడ్డిని అభినందిస్తూ కేంద్ర ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రదేశ్ సమైక్యాన్ని సాధించినదని అన్నారు.

కొత్త అధ్యక్షునిపై ఇంకా పెద్ద బాధ్యతలు కలవని అయన అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో ఈనాడు వచ్చిన సమైక్యం వల్ల సంస్థ పటిష్ఠం కాగలదని అయన అన్నారు. శ్రీ తిమ్మారెడ్డి తాలూకా, జిల్లా స్థాయి కార్యకర్తల మధ్య సదవగాహనకు కృషిచేయగలరని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెసు వాదుల మధ్య ఇకముందు ఎట్టి విభేదాలు తలెత్తరాదని అయన ఉద్బోధించారు.

శ్రీ తిమ్మారెడ్డి ఆకర్షణీయమైన వ్యక్తి

(మిగతా 4 వ పేజీలో)

రాజ్యసభకు శ్రీ సంజీవరెడ్డి పోటీ

హైదరాబాద్, ఆగస్టు 10— కేంద్ర ఉక్కు, గనుల శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాజ్యసభకు పోటీ చేయనున్నారు.

ఈ విషయాన్ని శ్రీ సంజీవరెడ్డి నే డిక్కడ తెలియజేశారు.

ఇదివరలో అయన లోకసభకు పోటీ చేయాలనుకొన్నారు. కాని ఆ నిర్ణయాన్ని మార్చుకొని రాజ్యసభకు పోటీ చేస్తున్నారు.

ఇందుకు ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుల అమోదం లభించినట్టు తెలుస్తున్నది.

ఇండియాకు అమెరికా ఆయుధ సహాయం

వాషింగ్టన్ ప్రభుత్వం వాగ్దానం తనకు సంతృప్తి కలిగించినట్టు శ్రీ చవాన్ వివరణ

యుద్ధ నౌకల నిర్మాణంలో సహకరించడానికి బ్రిటన్ సుముఖంగా ఉన్నట్టు రక్షణమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

ఇండియా అయిదేళ్ళ రక్షణ ప్రణాళికకు అమెరికా వాగ్దానం చేసిన సహాయానికి తాను సంతృప్తి పడినట్టు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నే డిక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పినట్టు తెలియవచ్చింది.

ఈ సమావేశానికి 40 మంది పార్లమెంటు సభ్యులు హాజరైనారు.

మన దేశానికి అవసరమైన జెట్ విమానాలను సంపాదించే కృషిలో నిర్దిష్టమైన ఫలితాలు ఇంకా రాలేదని, రక్షణ ప్రయోజనాలకై ఒక జాతీయరాష్ట్రాల కోసం కూడా ప్రయత్నించడం జరిగిందని అయన చెప్పారు.

తాను అమెరికాలో పర్యటించిన సందర్భంలో స్నేహపూర్వకమైన వాతావరణం కనిపించినదని, మన దేశానికి సహాయంచేయాలన్న నిజమైన కాంక్ష అమెరికన్‌లకు వున్నట్టు తెలుసుకున్నానని శ్రీ చవాన్ తెలియజేశారు.

మన అయిదేళ్ళ రక్షణప్రణాళికకు అమెరికా సహాయం, గ్రాంటులు లేదా ఋణాల రూపంలో లభించగలదని, మూడు శాతం వడ్డీ రేటుతో పదేళ్ళ వ్యవధిలో ఈ ఋణాలను

(మిగతా 4 వ పేజీలో)

సైప్రస్ యుద్ధంలో 500 మంది మృతి

లండన్, ఆగస్టు 10—టర్కీ విమానాలు బాంబులతో దాడి జరిపిన సంఘటనలో ఇంతవరకు సైప్రస్‌లో 500 మందికిపైగా మరణించారని లండన్‌లో సైప్రస్ హైకమిషనర్ నిన్నరాత్రి ప్రకటించారు.

సైప్రస్ హైకమిషనర్ నిన్న రాత్రి ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుత సంక్షోభంలో తమకు సైనికంగా తోడ్పడవలసిందిగా సోవియెట్ రష్యా, తుర్కియలను సైప్రస్ ప్రభుత్వం కోరిందని తెలిపారు.

నిన్న సైప్రస్‌పై 64 టర్కిష్ జెట్ విమానాలు దాడి జరిపినట్టు అయన వెల్లడించారు.

సైప్రస్‌పై టర్కీ చర్య అంకారా ప్రభుత్వం పేర్కొంటున్నట్టు పోలీసు చర్యల వరకే పరిమితం కాదని ఇది రుజువు చేస్తున్నదని అయన చెప్పారు.

టర్కీ ప్రభుత్వానికి కృశ్చెవ్ విజ్ఞప్తి

మాస్కో, ఆగస్టు 10—సైప్రస్‌పై సైనిక చర్యలను వెంటనే నిలిపివేయవలసిందిగా కోరుతూ టర్కిష్ ప్రభుత్వానికి రష్యా ప్రధాని శ్రీ కృశ్చెవ్ ఒక సందేశం పంపినట్టు సోవియెట్ వార్తాసంస్థ "టాస్" నిన్న వెల్లడించింది.

టర్కీ ప్రధాని శ్రీ ఇస్మెట్ ఇనోనుకు శ్రీ కృశ్చెవ్ సందేశం పంపినట్టు "టాస్" తెలియజేసింది.

సైప్రస్ ప్రెసిడెంట్ మకారియోస్, ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఊ థాంట్‌లకు కూడా శ్రీ కృశ్చెవ్ సందేశాలు పంపినట్టు "టాస్" వెల్లడించింది.

టర్కీ ప్రధానికి పంపిన సందేశంలో శ్రీ కృశ్చెవ్ ఇలా పేర్కొన్నారు:

సైప్రస్ రిపబ్లిక్‌పై టర్కిష్ రిపబ్లిక్ ప్రభుత్వం సైనిక చర్యలు తీసికొంటున్నట్టు సోవియట్ ప్రభుత్వానికి తెలియవచ్చింది.

"టర్కిష్ వైమానిక దళం సైప్రస్ భూభాగంపై బాంబులు ప్రయోగిస్తున్నదని, మరణాలు సంభవిస్తున్నవని, టర్కీ యుద్ధ విమానాలు కూడా సైప్రస్ కోస్తాతీరాన్ని సమీపించినవని కూడా తెలుస్తున్నది. దాని ఫలితంగా ఎంతో జననష్టం సంభవిస్తున్నది.

"సైప్రస్ రిపబ్లిక్‌పై సైనిక చర్యలు విరమించవలసిందిగా టర్కిష్ రిపబ్లిక్ ప్రభుత్వానికి సోవియెట్ ప్రభుత్వం కోరుతున్నది.

(మిగతా 4 వ పేజీలో)

1964 ఆగస్టు 11 మంగళవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
శ్రావణ శుద్ధ చవితి
చవితి : సా॥ 5_42
ఉత్తర : మ॥ 11_24
వర్జ్యం : రా॥ 7_58 నుంచి 9_36 వరకు

1964 ఆగస్టు 12 బుధవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
శ్రావణ శుద్ధ పంచమి
పంచమి : సా॥ 5_39
హస్త : మ॥ 11_51
వర్జ్యం: రా॥ 8_15 నుంచి 9_56 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

టర్కీ తొందరపాటు

సైప్రస్‌పై టర్కీ దండయాత్ర చేస్తుందా? దాడి చేయడానికి తగు కారణాలు దాని కెన్నైనా కనబడవచ్చు. కాని, అది దురాక్రమణే అనిపించుకుంటుంది. ప్రపంచం దాన్ని గర్హించి తీరుతుంది.

ఇరవైయవ శతాబ్దపు ద్వితీయార్ధంలో పరిమిత యుద్ధం అనే పదం క్రమంగా అర్థాన్ని కోల్పోతున్నది. ప్రారంభంలో ఏ యుద్ధం ఏ ప్రాంతానికి పరిమితమై వున్నా, అది మహాయుద్ధంగా విస్తరించడానికెంతో కాలం పట్టదు. ఈ కారణంచేతనే యుద్ధ చర్యలను ప్రారంభించే దేశం వాటి విషఫలితాలను గురించి ఒకటికి పదిసార్లు యోచించుకొనవలసి వుంటుంది; అత్యంత విగ్రహంతో, దూరదృష్టితో వ్యవహరించవలసి వుంటుంది.

ప్రపంచ దృష్టి వియత్నాంవైపు తిరిగి వుండగా దాన్ని టర్కీ సైప్రస్ వైపు మరల్చింది. మధ్యధరా సముద్రంలో తనకు సమీపంలో వున్న ఈ చిన్న ద్వీపంపై విమానాలతో దాడిచేసింది. ప్రత్యక్షంగా భారీ యెత్తున తన సైన్యాలను దింపి వుండకపోవచ్చుగాని, అందుకు సకల సన్నాహాలను చేస్తున్నది.

ఇది నిస్సందేహంగా ప్రమాదభరితమైన పరిస్థితి. టర్కీ తన సైన్యాలను సైప్రస్‌లో దింపడమే జరిగితే, గ్రీసు కూడా రంగంలోనికి దిగడం కథ్యం. దాని వెనుక ఉభయ సైనిక కూటాలకు చెందిన అగ్ర రాజ్యాలు సయితం. ఈ సంక్షోభంలో జోక్యం చేసుకొనడం కప్పుడు.

సైప్రస్‌లో అయిదు లక్షలకు పైబడిన జనసంఖ్యలో గ్రీకు జాతీయులు నాలుగు వంతుల మంది కాగా, టర్కిష్ జాతీయులు ఒకవంతు మాత్రమే. సైప్రస్‌కు స్వాతంత్ర్యమిస్తూ, బ్రిటన్ అల్పసంఖ్యాకులకు రక్షణ పేరిట టర్కిష్ జాతీయులకు వీటోతో సహా కొన్ని హక్కులను ప్రసాదించింది. అప్పటివరకు విభజించి పాలించిన బ్రిటన్ విభజించి నిష్క్రమించింది. ఇదే సైప్రస్ సమస్యకు మూలకారణం.

బ్రిటన్ ప్రసాదించిన రాజ్యాంగం తమ పురోభివృద్ధికి అవరోధంగా వున్న కారణాన దాన్ని సంస్కరించడానికి ప్రెసిడెంట్ మకారియోస్ ప్రయత్నించారు. సైప్రస్ స్వాతంత్ర్య రక్షణ పేరిట బ్రిటన్ గ్రీసు, టర్కీలతో కలిసి రూపొందించిన అంతర్జాతీయపు ఒడంబడికలను కూడా రద్దుచేయగలనని ఆయన ప్రకటించారు. ఈ రెండు చర్యలను టర్కీ ప్రోద్బలంతో టర్కిష్ అల్పసంఖ్యాకులు ప్రతిఘటించడంతో సైప్రస్‌లో అంతర్యుద్ధ పరిస్థితు లేర్పడ్డాయి. శాంతిస్థాపన నిమిత్తం ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సేనలను పంపించి నాలుగు నెలలు దాటినా, అవి ఇప్పటి వరకు ఏమీ సాధించలేకపోయాయి.

దీనికి ప్రధాన బాధ్యత గ్రీసు, టర్కీలదేనని చెప్పాలి. సైప్రస్‌ను అవి తమ ప్రచ్ఛన్న యుద్ధానికి రంగస్థలంగా చేసుకొన్నాయి. టర్కీ, సైప్రస్‌లోని దాని జాతీయులు ఆ ద్వీపాన్ని గ్రీకు, టర్కిష్ ప్రాంతాలుగా విభజించాలని కోరుతున్నారు. గ్రీసు, గ్రీకు సైప్రియట్లలో అధిక సంఖ్యాకులు దాన్ని గ్రీసులో విలీనం చేయాలని కోరుతున్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం గ్రీసుతో విలీనాన్ని కోరినా, ప్రెసిడెంట్ మకారియోస్ సైప్రస్ స్వతంత్ర రాజ్యంగానే వుండాలని, అల్పసంఖ్యాకులకు కొన్ని రక్షణలతో అధిక సంఖ్యాకుల పరిపాలనే చెల్లుబడి కావాలని కోరుతున్నారు.

ఇన్ని విరుద్ధ దృక్పథాల మధ్య నలిగిపోతున్న సైప్రస్ సమస్యను పరిష్కరించడం కష్టమే. ముఖ్యంగా గ్రీసు, టర్కీలపై పరిష్కారం ఆధారపడివుంది. 1960 నాటి ఒడంబడికనుసరించి సైప్రస్‌లో గ్రీసు 950 మందికి, టర్కీ 650 మందికి మించి సైనికులను నిలపడానికి వీలులేదు. అయినా, అవి తమ తమ జాతీయుల రక్షణకోసం దొంగచాటుగా అధిక సంఖ్యలో సైనికులను, ఆయుధ సామగ్రిని సైప్రస్‌లో దింపుతున్నవి. సైప్రస్ రాజకీయాలలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకొంటున్నవి. ఎవరిజాతివారిని అది రెండవ జాతిపై ఉసికొల్పుతున్నది. ఈ పరిస్థితి కొనసాగి సంతకాలం సైప్రస్‌లో శాంతి స్థాపన అసంభవం.

గ్రీసు, టర్కీలు సైప్రస్‌లో జోక్యాన్ని విరమించుకొనడం కంటె సమస్యా పరిష్కారానికి మరొకమార్గంలేదు. ఆ రెండు రాజ్యాలకు, బ్రిటన్‌కు సైప్రస్ రాజకీయాలలో ప్రమేయం కల్పిస్తున్న పాత ఒడంబడికలను రద్దుచేసి వాటి స్థానంలో ఐక్యరాజ్యసమితి సైప్రస్ స్వాతంత్ర్యానికి, ప్రాదేశిక సమగ్రతకు హామీ నివ్వాలి. అన్ని వర్గాలకు సమానమైన హక్కులను నిర్వచిస్తూ కొత్త "సెక్యులర్" రాజ్యాంగాన్ని సయితం సమితి ఆధ్వర్యాన రూపొందించాలి.

ఇది జరగడానికి ముందు, భద్రతా సంఘం అధ్యక్షుడు నిన్న విజ్ఞప్తి చేసినట్టు టర్కీ సైప్రస్‌పై సైనిక చర్యలను తక్షణం నిలిపివేయడం, గ్రీకు, టర్కిష్ సైప్రియట్ వర్గాలు యుద్ధాన్ని విరమించడం, సమితి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించడం జరగాలి. తమ ద్వీపానికి ఘోర సంక్షోభాన్ని వారించడానికి మిగిలిన ఏకైక మార్గం సమితి సేనల శాంతి కృషికి దోహదం చేయడమేనని ఉభయ వర్గాలు గ్రహించాలి.

గ్రీకు పురాణాలలో ప్రేమకు, వైరానికి కూడా అధిష్ఠాన దేవత ఆఫ్రోడైట్. ఆమె సైప్రస్‌లోని పెఫాస్ అనేచోట సముద్ర వేనంనుంచి ఉద్భవించిందట. గ్రీసుకు, టర్కీలోని ట్రాయ్ రాజ్యానికి జరిగిన మహాయుద్ధానికి బీజావాపన చేసింది కూడా ఆమేనని "ఇలియడ్" మహాకావ్యం చెబుతున్నది. అది క్రీస్తుకు పూర్వం కొన్ని వందలేళ్ళ నాటి మాట. తిరిగి రణనాదు గ్రీసు, టర్కీల మధ్య మరొక యుద్ధానికి ఆఫ్రోడైట్ జన్మస్థానమైన సైప్రస్ కారణభూతం కాకుండా చూడవలసిన బాధ్యత సమితిపై, ముఖ్యంగా అగ్ర రాజ్యాలపై వున్నది.



తిరిగి అంచు చివర

వియత్నామ్‌లో, సైప్రస్‌లో తిరిగి సాయుధ సంఘర్షణలు చెలరేగడంతో ప్రపంచం తిరిగి యుద్ధ ప్రమాదానికి చేరువగా వచ్చింది

("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

సైప్రస్ సంక్షోభం - తిరిగి టర్కిష్ విమానాల దాడి

(1 వ పేజీ తరువాయి)

అంకారా, ఆగస్టు 10 — సైప్రస్‌లోని టర్కిష్ సైప్రియట్లపై గ్రీక్ సైప్రియట్ దళాలు దాడులు జరపడం నిలిపివేయకపోతే సైప్రస్‌పై టర్కిష్ విమాన దాడులు కొనసాగగలవని టర్కిష్ ఉప ప్రధాని కెమాల్ సాతిర్ నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

సోవియెట్ యూనియన్ సైనిక జోక్యానికి విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 10—సైప్రస్ ప్రెసిడెంట్ మకారియోస్ సోవియెట్ యూనియన్ సైనిక జోక్యాన్ని కోరుతున్నట్టు నిన్నరాత్రి అమెరికా ప్రభుత్వానికి అధికారపూర్వకంగా సమాచారం అందిందని అధికారులు వెల్లడించారు.

సైప్రస్ విజ్ఞప్తిపై సోవియెట్ యూనియన్ తన అభిప్రాయాన్ని ప్రకటించిందో లేదో ఇంకా సమాచారం అందలేదని అధికారులు తెలిపారు.

ప్రస్తుత సమయంలో అన్యదేశమేదైనా జోక్యం చేసికొంటే అది తీవ్ర పరిణామాలకు దారితీయగలదని అన్ని పక్షాలకు అమెరికా స్పష్టంచేసినట్టు వారు ప్రకటించారు.

సైప్రస్‌లో రాత్రిపూట ఇప్పుడు వాస్తవానికి యుద్ధ విరమణ అమలులో వున్నదని, తదేవిధంగా పగలు కూడా కొనసాగగలదని ఆశిస్తున్నామని వారు అన్నారు.

అవసరమయితే సైప్రస్‌లో నివసిస్తున్న దాదాపు 350 మంది అమెరికన్‌లను సురక్షిత ప్రాంతానికి చేరవేయడానికి ఒక డిస్ట్రాయర్‌ను ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు.

మెడిటరేనియన్‌లోని అమెరికా ఆరవ నౌకాదళం కార్యకలాపాలపై తమ అభిప్రాయాన్ని ప్రకటించడానికి అధికారులు నిరాకరించారు.

టర్కిష్ విమాన దాడులవల్ల అపారమైన నష్టం కలిగిందని అధికారులు తెలియజేశారు.

టర్కిష్ విమానాలు 750 పౌండ్ల బాంబులను, నాపామ్ బాంబులను ఉపయోగించినవని వారు తెలిపారు.

అర్చిబిషప్ మకారియోస్ సోవియెట్ సైనిక సహాయాన్ని కోరడానికి సంకల్పించినట్టు సైప్రియట్ రక్షణ మంత్రి నికోసియాలోని అమెరికా రాయబారికి సూచనప్రాయంగా తెలియజేశారని ఈ అధికార వర్గాలు వెల్లడించాయి.

సోవియెట్ యూనియన్ ఈ పరిస్థితిలో తల దూర్చేదంత అవసరం కాదని కాబట్టి విశ్వసిస్తున్నట్టు అధికారులు ప్రకటించారు.

ఈ పరిస్థితి గురించి సోవియెట్ ప్రభుత్వంతో అమెరికా చర్చలు జరపలేదని, ఈ ప్రాంతం వ్యవహారాల పట్ల సోవియెట్ యూనియన్ ఇంతకు ముందు ఎన్నడు శ్రద్ధ చూపలేదని వారు అన్నారు.

మకారియోస్‌కు జాన్సన్ విజ్ఞప్తి

సైప్రస్‌పై టర్కీ విమానదాడులు ప్రారంభమైనట్టు వార్తలు వచ్చిన వెంటనే, టర్కీ వహించవలసిందిగా కోరుతూ ప్రెసిడెంట్ జాన్సన్ ప్రెసిడెంట్ మకారియోస్‌కు, గ్రీక్, టర్కిష్ ప్రభుత్వాలకు సందేశాలు పంపారు.

సైప్రస్‌పై దాడులలో 64 జెట్ విమానాలు పాల్గొంటున్నట్టు వచ్చిన వార్త యదార్థం కావచ్చునని అన్నారు.

వాయవ్య సైప్రస్‌లోని కొక్కెరిణ గ్రామం వద్ద తిరిగి నేడు భీషణ పోరాటం ప్రజ్వరిల్లినట్టు సమితి ప్రతినిధి తెలియజేశారు.

కొన్నిదేశాల నుంచి సైప్రస్‌కు సైనిక సహాయం

నికోసియా, ఆగస్టు 10—టర్కీ దురాక్రమణ ప్రమాదం దృష్ట్యా "కొన్నిదేశాల నుంచి" సైప్రస్ ప్రభుత్వం సైనిక సహాయాన్ని కోరిందని అధ్యక్ష భవనం ప్రతినిధి నిన్న తెలియజేశారు.

అరు టర్కిష్ యుద్ధనౌకలు గత రాత్రి సైప్రస్ ఉత్తరతీరాన్నుంచి 20 మైళ్ళలోపలనిన్నట్టు గమనించడంవల్లనే తాము ఈ సహాయం కోరామని ఆయన చెప్పారు.

సైప్రస్‌పై ఉథాంట్ నివేదిక

న్యూయార్క్, ఆగస్టు 10— సైప్రస్ సంఘటనలపై తన నివేదికను భద్రతా సంఘం నేడు ఆగిరి ప్రారంభం కావడానికి ముందు సమర్పించగలనని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న చెప్పారు. ఆగస్టు 3 వ తేదీ నుంచి ఇప్పటి వరకు జరిగిన సంఘటన లన్నింటిని గురించి ఉథాంట్ నివేదికలో ప్రస్తావించగలరని అనుకొంటున్నారు.

సైప్రస్‌లో సమితి దళాల ప్రధానాధికారి జనరల్ కె. ఎస్. తిమ్మయ్య అందజేసిన సమాచారాన్నే తన నివేదికలో పేర్కొనగలరని ఉథాంట్ చెప్పారు.

వాషింగ్టన్ ప్రకటన

వాషింగ్టన్‌లో విదేశాంగశాఖ అధికారులు ఒక ప్రకటన చేస్తూ టర్కీ యుద్ధ నౌకలు సైప్రస్ చేరువనున్న సూచనలేవీ లేవని విమాన పర్యవేక్షణవల్ల తెలియవచ్చిందని చెప్పారు.

అయితే టర్కీ ప్రభుత్వం అమెరికా ప్రకటనను ఖండిస్తూ టర్కీ యుద్ధనౌకలు సైప్రస్‌కు కొద్ది దూరంలో వున్నవని పేర్కొన్నది.

భద్రతా సంఘం ప్రతినిధులు, ఉద్రిక్తతను తగ్గింప చేయడానికి తోడ్పడే విధంగా అన్ని పక్షాల వారికి అమోదకరమైన సూత్రాన్ని కనుగొనడానికి విఫలయత్నం గావించారు.

భద్రతాసంఘం అధ్యక్షుడు శ్రీ సిల్వర్డ్ సిల్వన్ తమ కృషిపై పరిజ్ఞాన్ని గురించి ప్రకటిస్తు భద్రతా సంఘం ప్రతినిధులలో కొంత మందికి తమ ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకపోవడం దీనికికొంత కారణమనిచెప్పారు.

సైప్రస్‌లో తాజా సంఘటనలపై భద్రతా సంఘానికి నివేదించ వలసిందిగా ఆయన సమితి ప్రధాన కార్యదర్శిని కోరారు.

ఈ సమస్యపై తిరిగి చర్చకు భద్రతా సంఘం సమావేశం శేదీని నిర్ణయించే హక్కు అధ్యక్షునికి ఇవ్వడానికి భద్రతా సంఘం సభ్యులు అంగీకరించారు.

ఇది ఇలావుండగా సైప్రస్ ప్రభుత్వం నేడొక ప్రకటనచేస్తూ, నిన్న టర్కీ వైమానిక దళాలవల్ల 33 మంది గ్రీకు సైప్రియట్‌లు మరణించినట్టు, 230 మంది గాయపడినట్టు ఇంతవరకు అందిన వార్తల వల్ల తెలుస్తున్నట్టు వెల్లడించింది.

సైప్రస్‌లో పరిస్థితి : సమితి ప్రతినిధి ప్రకటన

నికోసియా, ఆగస్టు 10—సైప్రస్‌కు వాయవ్యంగా వున్న టర్కిష్ సైప్రియట్‌ల అధీనంలో వున్న కోకిన గ్రామంలో నిన్న భీషణ పోరాటం జరిగినట్టు ఇక్కడ ఐక్యరాజ్యసమితి ప్రతినిధి వెల్లడించారు.

ఈ ప్రాంతంలో టర్కిష్ సైప్రియట్‌లు తమ గ్రామాలన్నీ కోల్పోయాయి.

కోకిన గ్రామంలో ఇంకా 200 మంది స్త్రీలు, పిల్లలు వున్నారని, వారు ఈ గ్రామాలను ఖాళీ చేయడానికి నిరాకరించారని ఆయన చెప్పారు.

నిన్న కొత్తగా జరిగిన విమాన దాడుల తర్వాత సైప్రస్ వాయవ్య ప్రాంతంలో అసలు పరిస్థితి ఎలావుందో ఇంకా తెలియరాలేదు.

నిన్న ఉదయం నాలుగు టర్కిష్ జెట్ విమానాలు రాకెట్లు, మరణపాకులతో అయిదు ప్రాంతాలపై దాడి జరిపినట్టు గ్రీక్ సైప్రియట్ ప్రభుత్వ ప్రతినిధి మొదట పేర్కొన్నారు. పోమోస్‌లో ఇంకా మంటలు చల్లారలేదని, పోలిస్, లిథ్రి, వల్వ్యామోస్, అయోస్‌రోదోరస్ ప్రాంతాలుకూడా దాడులకు గురి అవుతున్నాయని ఆ ప్రతినిధి తెలిపాడు.

నిన్న మధ్యాహ్నం 1.5 గంటల సమయంలో మన్సోరా ప్రాంతంలో పైయెనియా గ్రామంవద్ద గ్రీక్ సైప్రియట్ స్థావరాలపై టర్కీ జెట్ విమానాలు దాడి జరిపినట్టు సమితి ప్రతినిధి తర్వాత ప్రకటించారు.

టర్కిష్ యుద్ధ నౌకలుకూడా మన్సోరా ప్రాంతంపై కాల్పులు జరుపుతున్నట్టు తెలుస్తున్నది.

నిన్న ఉదయం లిమ్నిప్రాంతంపై టర్కిష్ విమానాలు దాడి జరిపినవని, పోలీస్‌పట్టణ సమీపంలోవున్న లిమ్ని గనివద్ద బ్రిటిష్‌వర్గాలవారు చెప్పినట్టు సమితి ప్రతినిధి పేర్కొన్నారు.

అట్వెజా వెల్లాయున్, లూసి, పఖ్యామోస్, పోమోస్‌పానో, కైర్నోవ్ గ్రామాలను చుట్టివున్న పైనియా ప్రాంతంపై విమాన దాడులు కేంద్రీకరించబడినట్టు సమితి ప్రతినిధి నిన్న సాయంకాలం మూడు గంటల తర్వాత వెల్లడించాడు.

నాలుగు టర్కీ ఫైటర్ బాంబర్లు, రెండు పర్యవేక్షణ విమానాలు రాకెట్ల బాంబులను వదలుతున్నట్టు అయన తెలియజేశారు.

టర్కిష్ విమానాలు సైప్రస్ వాయవ్య ప్రాంతం అంతటిపైనా బాంబులతో దాడిచేస్తున్నట్టు సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించాడు.

ఈ మొత్తం ప్రాంతం అంతా దాడికి గురిఅవుతున్నదని, ఈ సందర్భంలో మరణించినవారు, గాయపడిన వారిని అంచనా వేయజాలమని, వారి సంఖ్య వందలమీద వుండవచ్చునని ఆ ప్రతినిధి చెప్పారు.

టర్కీ దాడుల దృష్ట్యా విదేశాలు సైనిక సహాయం అందజేయవలసిందిగా సైప్రస్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

అయితే విదేశీ సహాయంకోసం సైప్రస్ విజ్ఞప్తి చేసిన దేశాలలో రష్యా, ఈజిప్టు, సిరియాలు కలవా? అని ప్రశ్నించగా, దానిపై నికోసియా ప్రభుత్వ ప్రతినిధి ఏమీ వ్యాఖ్యానించలేదు.

సైప్రస్‌కు గ్రీక్ సహాయం

ఎథెన్స్, ఆగస్టు 10— సైప్రస్‌పై టర్కీ విమానాల దాడి విరమించబడని పక్షంలో సైప్రస్‌కు సహాయంగా గ్రీక్ వైమానిక దళం, సాయుధ దళాలు రాగలవని గ్రీక్ విదేశాంగ మంత్రి శ్రీ స్టావ్రోస్ కాస్టోపౌలస్ నిన్న ధ్రువీకరించారు.

సైప్రస్ సంక్షోభంలో జోక్యం చేసుకొనడానికి టర్కీకి ఏ విధంగా హక్కు గలదో తమకు కూడా అదే హక్కు కలదని, తాము సైప్రస్‌కు తోడ్పడ గలమని ఆయన తెలియజేశారు.

సైప్రస్ రేడియో ప్రకటన

సైప్రస్‌కు సహాయంగా తాము రానున్నట్టు భద్రతా సంఘానికి గ్రీక్ చేసిన హెచ్చరికను పురస్కరించుకొని గ్రీక్ వైమానిక దళం విమానాలు నిన్న సైప్రస్ వచ్చినవని, నిన్న రాత్రి పీడు గంటల సమయంలో నికోసియా పట్టణం మీదుగా ఎగిరినవని సైప్రస్ రేడియో ప్రకటించింది.

టర్కీ ప్రభుత్వం నిర్ణయం

అంకారా, ఆగస్టు 10—టర్కీ మంత్రి భావంతో వున్నట్టు తెలిపారు.

మండలి నిన్న మధ్యాహ్నం మూడున్నర గంటలసేపు సమావేశం జరిపిన అనంతరం కోకినా ప్రాంతంలో టర్కిష్ సైప్రియట్‌లపై గ్రీక్ సైప్రియట్‌లు దాడి కొనసాగించినట్టయితే సైప్రస్‌కు మరికొన్ని జెట్ విమానాలు పంపాలని నిశ్చయించినట్టు టర్కీ సమాచార శాఖా మంత్రి శ్రీ గోగస్ ప్రకటించారు.

నిన్న సైప్రస్ వాయవ్య ప్రాంతంలోని సైనిక స్థావరాలపై దాడి జరిపిన అనంతరం టర్కీకి చెందిన 64 జెట్ విమానాలు భద్రంగా తమ స్థావరాలకు చేరుకున్నవని టర్కిష్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

టర్కిష్ సైప్రియట్‌లకు చెందిన కోకినా ప్రాంతం పరిరక్షణకు తమ కృషిని కొనసాగించగలమని టర్కీ సమాచారశాఖా మంత్రి శ్రీ గోగస్ తెలియజేశారు.

గ్రీక్ సైప్రియట్ సేనలు పెద్ద ఎత్తున సమీకరింపబడినవని, ఈ దళాలు కోకినాను ముట్టడిస్తున్నవని అయన చెప్పారు.

నిన్న టర్కీ సైనిక చర్యలవల్ల మన్సోరా ప్రాంతంలో మూడు నౌకలు నిర్వంసం చేయబడినవని అయన తెలిపారు.

పోలిస్, అర్స్‌కయా ప్రాంతాలలో గ్రీక్ సైప్రియట్ స్థానిక స్థావరాలు, రోడ్లు టర్కీ విమానాల నుంచి రాకెట్లు దాడి వల్ల నిర్వంసం చేయబడినవని అయన పేర్కొన్నారు.

మొన్నటి సైనిక చర్యలో 32 టర్కిష్ జెట్ విమానాలు పాల్గొన్నవని, ఒక గ్రీక్ పెట్రోలు బోటును, మరి రెండు బోట్లను, రెండు యుద్ధ నావలను ముంచివేసినవని అయన చెప్పారు. మరి మూడు గ్రీక్ బోట్లు కూడా బాగా దెబ్బ తిన్నట్టు అయన తెలియజేశారు.

మొన్నటి సైనిక చర్యలో 30 మంది గ్రీక్ సైప్రియట్‌లు మరణించారని, 70 మంది గాయపడ్డారని ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నదని అయన చెప్పారు.

అగ్నేయ టర్కీలోని ఇస్కెందురన్ రేవు వద్ద సైనిక చర్యలను పెంపొందించినట్టు ఇక్కడకు వచ్చిన అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇస్కెందురన్ రేవు, పెట్రోలియం సంస్థలను సైనిక అధికారులు స్వాధీనం చేసికొన్నారు.

గుర్తు తెలియని విమానాలేవయినా ఈ ప్రాంతం మీదుగా ప్రయాణించినట్టయితే వెంటనే కూల్చివేయవలసిందిగా ఉత్తర్వులు జారీ చేశారు.

టర్కీలోని వివిధ ప్రాంతాలలో జెట్ విమానాలు, ఇతర యుద్ధ విమానాలు అప్రమత్తతతో వున్నవి.

గ్రీకు రేవులు, గ్రీకు జలాలలో వున్న టర్కీ నౌకలన్నింటిని వెంటనే ఆ గ్రీకు జలాలు విడిచిపెట్టి రావలసిందిగా ఉత్తర్వులు జారీ చేశారు.

గ్రీకు నౌక లేవీ టర్కీ జలాలలో లేవని తెలుస్తున్నది.

నిన్న మధ్యాహ్నం జరిగిన టర్కీ మంత్రి మండలి సమావేశానికి త్రివిధ దళాల అధిపతులుకూడా హాజరైనారు.

యుద్ధ విరమణ జరపవలసిందిగా భద్రతా సంఘం చేసిన విజ్ఞప్తిని గురించి టర్కీ విదేశాంగ మంత్రిని నిన్నరాత్రి ప్రశ్నించగా ప్రతిపక్ష దళాలు పోరాటం ఆపివేసినట్టయితే, తాము కూడా కాల్పులను విరమించడానికి చర్యలు తీసికొనగలమని, లేనిచో కాల్పులు కొనసాగుతూనే వుంటాయని చెప్పారు.

ఈ పరిస్థితికి ఆర్చి బిషప్ మకారియోస్ కారకుడని, వారు టర్కీ సైనిక చర్యలు విరమించబడాలని కోరుతున్న పక్షంలో, ముందు తమ దళాలను ఉపసంహరించుకొనాలని అయన చెప్పారు.

టర్కిష్ సైప్రియట్ వర్గంపై దాడికి మకారియోస్ ఇంకా పత్రిదీ చేసినట్టయితే, టర్కీ జెట్ విమానాలు తమ చర్యలను ఇనుమడింపచేయగలవని అయన చెప్పారు.

టర్కీ ప్రధాని శ్రీ ఇనోను, మంత్రి మండలి సమావేశానంతరం మాట్లాడుతూ, పరిస్థితి చక్కబడగలదని తాను ఆశిస్తున్నట్టు తెలిపారు.

శ్రీ తిమ్మారెడ్డి

"రైతుపెద్ద" శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి తర్వాత రైతు ప్రతినిధి శ్రీ పెద్ది రెడ్డి తిమ్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అధిష్ఠించడం అత్యంత సముచితంగా వున్నది.

నిండైన మీసకట్టు, వేషభాషలు, "ఏమబ్బా!" అంటూ ఆప్యాయంగా, ఆదరంగా పలకరించే ధోరణి - ఆయనను చూడగానే పట్టణాలలో మంత్రిపదవిని నిర్వహించిన రాజకీయవేత్తకాక, రైతు నాయకుడు జ్ఞాపకం వస్తాడు.

విద్యార్థి దశనుంచి కూడా ఆంధ్రదేశంలో జరిగిన అనేక రైతు, కూలీ ఉద్యమాలతో అయనకు సంబంధం వున్నది. ఆయన 32 సంవత్సరాల రాజకీయ జీవితాన్ని ఒకసారి పరిశీలిస్తే, రైతాంగ శ్రేయస్సుకోసమే అయన

శ్రీ తుర్లపాటి కుటుంబరావు

తన జీవితాన్ని అంకితం చేసినట్టు స్పష్టపడుతుంది. రైతులకు సంబంధించిన సమస్యలపై అయనకు కొన్ని స్పష్టమైన, నిర్దిష్టమయిన అభిప్రాయాలు గలవు. పదవిలో వున్నా, లేకపోయినా, అయన ఈ అభిప్రాయాలపై ఎవ్వరితోను రాజీపడడు.

శ్రీ తిమ్మారెడ్డి 1914 నవంబర్ 24 వ తేదీన చిత్తూరు జిల్లా వాయల్పాడు తాలూకా జీనేపల్లి గ్రామంలో ఒక మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించారు. విద్యార్థిగా వుండగా - 18 సంవత్సరాల వయస్సులోనే- అయనను కాంగ్రెసు సంస్థ ఆకర్షించింది. అప్పటినుంచి అయన రాజకీయ రంగంలో ప్రముఖపాత్ర నిర్వహిస్తున్నారు.

మదనపల్లి థియొసాఫికల్ కాలేజిలో ప్రఖ్యాత విద్యావేత్తలు శ్రీ త్రిలోకేశ్వర్, డాక్టర్ జేమ్స్ హెచ్. కజిన్స్‌ల శిష్యరికంలో శ్రీ తిమ్మారెడ్డి పట్టభద్రుడైనాడు.

1936 ఏప్రిల్ మే మాసాలలో అవార్యరంగా నిర్వహించిన వేసంగి పాఠశాలా అయనను ఆకర్షించగా దానిలో చేరి శిక్షణ పొందారు. అప్పుడే అయనకు సాహిత్యంపట్ల ఆసక్తి కూడా కలిగింది. రైతాంగ చైతన్య ప్రబోధకమైన "రైతు భజనావళి"కి 1936-37 సంవత్సరాలలో అయన సంపాదకత్వం వహించారు.

రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షత

పట్టుమని పాతిక సంవత్సరాలైనా నిండక పూర్వమే అయన రైతు సేవను, రైతాంగం సమస్యలలో అయనకున్న లోతైన జ్ఞానాన్ని ఆంధ్రదేశం గుర్తించింది. తర్వలితంగా 1943 వచ్చేసరికి అయన ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

రైతుల సమస్యల పట్ల అయనకుగల అపారమైన పరిజ్ఞానానికి నిదర్శనం—1938, 1941, 1947 సంవత్సరాలలో వరుసగా మదనపల్లి, చెన్నూరు, శివగిరిలలో నిర్వహించ బడిన వేసంగి పాఠశాలలకు అయన అధ్వర్యం వహించడమే. ఈ పాఠశాలలో నేడు ఆంధ్రదేశంలో వివిధ రాజకీయ పక్షాలలో ప్రముఖ కార్యకర్తలుగా పనిచేస్తున్న పెక్కుమంది శిక్షణ పొందారు. అప్పటికే అయన ఆంధ్ర దేశంలో రైతు నాయకుడుగా గణుతి కెక్కాడు.

పి. సి. సి. ఉపాధ్యక్ష పదవి

అయన రాజకీయ జీవితంలో 1940వ సంవత్సరం ఒక మైలురాయి. ఆ సంవత్సరం అయన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి ఉపాధ్యక్షుడుగా నియమించబడ్డారు. అప్పటికి అయన వయస్సు 31 సంవత్సరాలు. అప్పటి నుంచి 1950 వరకు పి. సి. సి. ఉపాధ్యక్షుడుగా అయన రాష్ట్ర రాజకీయ రంగంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆ అయిదు సంవత్సరాలు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి ఆచార్య రంగా అధ్యక్షులు.

1953 అక్టోబర్‌లో ఆంధ్రరాష్ట్రం అవతరించినప్పుడు ప్రకాశం మంత్రివర్గంలో శ్రీ తిమ్మారెడ్డి ఆహారం, వ్యవసాయం, పశుసంక్షేమం, అడవుల శాఖ మంత్రిగా నియమితులైనారు. ఆయనకు తగిన శాఖ లభించిందని అందరు భావించారు.

ప్రకాశం మంత్రివర్గ పతనానంతరం 1955 లో ఆంధ్ర శాసన సభకు జరిగిన ఎన్నికలలో అయన తిరిగి ఎన్నికైనారు.

మంత్రిత్వం

1956 లో ఆంధ్రప్రదేశ్ అవతరించగానే సంజీవరెడ్డి మంత్రివర్గంలో అయన తిరిగి సరిగా అవే శాఖలకు మంత్రిగా నియమించబడడం ఆ శాఖల పట్ల అయనకుగల శ్రద్ధాసక్తులకు నిదర్శనం. తాను మంత్రిగా వున్నప్పుడు తన శాఖలలో పనులు చురుకుగా జరగడానికి అయన శ్రద్ధచూపారు.

సమర్థుడైన మంత్రిగా అయన పేరుపొందారు. ఆహార, వ్యవసాయ సమస్యలపై తనకు మొదటినుంచిగల అభిప్రాయాలకు భిన్నమైన నిర్ణయాలను అప్పటి మంత్రివర్గం చేయవలసి వచ్చినప్పుడు, తన భావాలను అయన బాహాటంగా ప్రకటించడానికి వెనుదీయ లేదు.

ఈ వ్యాసారంభంలోనే పేర్కొన్నట్టు అయనకు వివిధోద్యమాలతో సన్నిహిత సంబంధం కలదు.

జమీన్‌రైతు నాయకుడు

చెట్టినాడు, దేవళంపేట, కుప్పంబదూరు, పట్టేట్ల రైతుల పన్నుల నిరాకరణోద్యమాలకు అయన నాయకత్వం వహించారు. ఇందువల్ల రాష్ట్రంలోని జమీన్‌రైతులకు అయన సన్నిహితుడైనాడు.

చిత్తూరుజిల్లాలో రైల్వే, బస్సు కార్మికులు, మేటలు కార్మికుల సంఘాలకు, జిల్లా ఉపాధ్యాయుల సంఘానికి అయన చాలా కాలం అధ్యక్షుడుగా పనిచేశారు. రాయలసీమ విద్యార్థుల సమాఖ్యకు 1937-38 లో అయన అధ్యక్షుడుగా వున్నారు. అందువల్ల, వివిధ వర్గాల సమస్యలు అయనకు కరతలామలకం.

అన్నింటిని మించి రాయలసీమ రైతు రక్షణయాత్ర నాయకుడుగా 1941 లో కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో అయన జరిపిన పదయాత్ర రైతులోకానికి అయనను అతిసన్నిహితుని చేసింది.

1942 ఉద్యమంలో పాల్గొన్నందుకు అయన జెయిలుకుపోయి, 1945 లో విడుదల అయినారు.

శ్రీ తిమ్మారెడ్డి మంచివక్త. పర్లె పదాలను దొర్లిస్తూ, చక్కని ఉపమానాలతో అయన గంటల తరబడి అనర్గళంగా మాట్లాడగలరు. అయన చక్కగా వ్రాయగలరు కూడా. కొంతకాలం అయన ఒక తెలుగు వారపత్రికకు సంపాదకత్వం వహించారు.

నిర్మొగమాటంగా, కుండ

వనితావని

ప్రతి మంగళవారం ప్రచురణ

బాలికల విద్య:

కనీసం ఎస్. ఎస్. ఎల్. సి. స్థాయి అవసరం

యుగ యుగాల నుంచి స్త్రీ పురుషునితో పాటు విద్య నభ్యసిస్తూనే వున్నది. మన పురాణాలలోను, చరిత్రలలోను స్త్రీలు విద్యాభ్యాసంతోపాటు గుర్రపు స్వారీ, యుద్ధం చేయడం వంటివాటిని పురుషునితోపాటు సమానంగా నేర్చుకొన్నట్లు మనం చదువుతున్నాం. కాని నేటి తల్లిదండ్రులు తమ కన్యలకు విద్యాభ్యాసం ఎంతవరకు అవసరమో తెలిసికొనడానికి తహతహపడుతున్నారంటే దీనికి కారణం ఏమిటి? ముఖ్యంగా దీనికి కట్నాల బాధ ఒక కారణం. మధ్య తరగతి కుటుంబీకులు ఆర్థికంగా తట్టుకొన లేక ఉన్నత విద్య చెప్పించ లేక పోతున్నారు. మగ పిల్లలు ఎటూ తమ కాళ్లమీద నిలబడగలగాలి. కాబట్టి ఏదో విధంగా చదువులు చెప్పిస్తారు. కాని అదే తమ కైతే విషయంలో ఏతండ్రి అదృష్టికో సర్వ సాధారణంగా ఆలోచించడం. ఆడపిల్ల ఎటు పరాయి యింటికి వెళ్ళేదే. అమె బరువు బాధ్యతలు భర్తదే కనుక, యుక్త వయస్సు రాగానే ఏదో విధంగా కన్నె చెర విదిపించాలని చూస్తాడు.

తరతరాలుగా మనలో పాతుకుపోయిన మూఢాచారాలవల్ల మనలో ఆడపిల్లల విద్యాభ్యాసం అడుగంటిపోయింది. కన్య తనంతకు తాను వలచి స్వయంవరం చేసికొనే రోజులు పోయి వాటి స్థానే తల్లిదండ్రులు చేస్తున్న బాల్య వివాహాలు ఎక్కువయినవి. అటువంటప్పుడు ఉన్నత విద్యకు కాదుగదా అసలు విద్యకే ఆస్కారం లేకుండా పోయింది. బాల్య వివాహాలతో పాటు బాల వితంతువులు ఎక్కువై, వారు చదువు సంధ్యలు లేక, తమ కాళ్ళమీద తాము నిలబడలేక దిక్కులు లేని వారు భర్త ఆస్తులకు వారసులు కాలేక ఇతర వంచలలో పడి అనుభవించిన కష్టాలు, పడిన విడ్డూరాలు తీసుకుంటే మన అమ్మమ్మలు, నాయనమ్మల నోటినుంచి మనం వింటూనే వున్నాము. ఈ విషయంలో నిజంగా ఈ తరంలో పుట్టిన మనం అదృష్టవంతులమనే అనుకోవాలి. ఇదే చదువుకొన్న స్త్రీ అయితే అన్ని ఇక్కట్లుండులేకుండ తన బ్రతుకు తను బ్రతక కలుగుతుంది.

ఇక వివాహాల ప్రసక్తి వచ్చేసరికి ఈ రోజులలో స్త్రీల చదువు ఎంతవరకు వుండాలో ఊహించలేకుండ వున్నాం. ఎందుకంటే చదువు ఎక్కువగా వున్న అమ్మాయికి విలువ తగ్గిపోతున్నది. (సంబంధాల విషయంలో) అలాగే చదువు లేని అమ్మాయికి ఎన్ని అళలు చూపినా వివాహం కావడం కష్టంగా వుంది. అంటే ఈ రోజుల్లో మగవారికి అతిగా చదివినవారు అక్కర్లేదు. చదువు లేనివారూ అక్కర్లేదు. పరిమితంగా చదువు వుండాలన్నమాట. ఈ పరిమితమైన చదువు ఎస్, ఎస్. ఎల్. సి. అనుకోవచ్చు. ఇటు మధ్య తరగతి కుటుంబీకులు కూడ (ప్రభుత్వం సహకరించింది కనుక) ఆ మాత్రం చెప్పించ గలరు.

పది ఏమైనా ఈ రోజులలో వివాహాల విషయంలో వరులకు ముందు కావలసింది కట్నం. పూర్వం రోజుల్లో అమ్మాయి నచ్చితే కట్నాని దేముందిలే అనుకొనేవారు. కాని ఈ నాడు కట్నం కోరుకొన్నంత యిస్తే పిల్ల అదే నచ్చుతుంది. కట్నాలతోనే ఆగక ఈనాటి పెళ్ళి వారు ఆడబిడ్డ కట్నాల దగ్గరనుంచి అబ్బాయి రేడియో వరకు అన్నీ అడుగుతున్నారు. అమ్మాయికి వున్నతవిద్య చెప్పిస్తే అంతకంటే పెద్ద డిగ్రీ వున్నవాడు వరుడుగా కావాలి. అయినా కట్నం ఏమీ తగ్గదు. ఈ విషయంలో భార్య చదువుకొన్నదైతే ఉద్యోగం చేయించుకొనడానికి ఇష్టపడి వివాహము(కట్నం లేకుండ)చేసికొనేవారుకొందరు క్రిస్టియన్లలో కనిపిస్తున్నారు. నిజంగా ఈవిషయంలో వీరిని అభినందించవలసిందే.

ధనవంతులైనవారు తప్పక తమ బాలికలకు కూడ మగవారితోపాటు ఉన్నత విద్య చెప్పించడం మంచిది. వారెటూ పెద్ద కట్నముతో పెళ్ళి చేయగలరు కాబట్టి. మధ్య తరగతివారు తమ శక్తి మేరకు (అంటే కనీసం ఎస్. ఎస్. ఎల్. సి.) చదువు చెప్పించాలి. ఆ తర్వాత వారు వీలయినంతవరకు స్వయంకృషితో చదువుకోవచ్చు. కేవలం ఉద్యోగంచేసే భర్తకు ఆర్థికంగా సహాయపడగలమని అనుకొనడం పొరపాటు. వంటవార్పు దగ్గరనుంచి బట్టలు కుట్టడం. ఉతుక్కొనడం అన్నీ స్వయంగా చేసికొని, తీరిక సమయాలలో కుటీర పరిశ్రమలుచేసి భర్తకు ఆర్థికంగా సహాయపడడంలో ఎంతో హాయి, తృప్తి వున్నాయి.

ఈనాటి పరిస్థితులనుబట్టి కాలం మారిందని అనుకోడమేగాని కట్నాల విషయంలో ఏమీ మారలేదు. రొంగలు దోచడానికి వీలులేనిదీ, ఒకరికి యిస్తే తరగనిదీ, సర్వసితులూ బోధించేదీ, పవిత్రమైనదీ అయిన విద్య ఈనాడు మనతెంలో అందుబాటులోవుంది. కాబట్టి దేశంలో ప్రతి స్త్రీ విద్యావంతురాలై తేనే దేశం, దేశ ప్రజలు కళ కళ లాడతారు.

తల్లిదండ్రుల చిక్కులు

ఆడపిల్లలకు కొద్దిపాటి చదువులు చాలునా? మగపిల్లలతో పాటు పెద్ద చదువులు అవసరమా? అన్న అంశాన్ని గూర్చి సాకల్యంగా చర్చించే ముందు చరిత్రలో కొన్ని దళాబాల వెనుక పరిస్థితులను అర్థంచేసుకొనాలి. పూర్వకాలంలో స్త్రీలు యౌవనవంతులు కాకుండానే, వారిలో జ్ఞానరేఖ పొడసూపకుండానే, వారికి వారుగా జీవితంలో కాలూని నిలబడగలిగే వ్యక్తిత్వం పొందకుండానే బాల్యదశలోనే వివాహం చేసేవారు. వారిని ముదునలులక్ష్మి వారి గొంతుకలను కోసేవారు. పెండ్లయి దళాబ్దం తిరగకుండానే ఆ భర్త మరణించడం, దానికి ఫలితంగా ఇరవై వసంతాలయినా నిండకపూర్వమే ఆ బాలిక వితంతువై వంపుచే నీవంగా చూడబడుతూ ఎన్నో కడగండ్ల పాలైకన్న వారి వంచన మరణాన్నే గమ్యంగా భావిస్తూ జీవితం గడిపేది. దీనిని సాంఘిక సంస్కర్తలు కొంత వరకు రూపుమాపారు. ఈ విధంగా జరగడానికి కారణాలు (1) వివాహానికి ముందు ఆ బాలిక పరిపూర్ణ యౌవనవతి కాకపోవడం. (2) భర్త సాధారణంగా అరవయ్యోపడిలో పడినవాడవడం. (3) తనని తాను పోషించుకోగల్గి తన కాళ్ళపై తాను నిలబడ గల్గడానికి తగిన చదువు వివాహానికి ముందు లేక పోవడం. కేవలం భర్త పైనే సంపూర్ణంగా ఆధారపడడం.

శారదా చట్టాన్ని ప్రవేశపెట్టి బాల్య వివాహాలను రద్దు చేసింది ప్రభుత్వం. ముదునలులకు కన్నె పిల్లల నిచ్చి వివాహాలు చేసే తలిదండ్రులు ఈ రోజుల్లో అరుదు. స్త్రీ విద్యను ప్రోత్సహించి, నిర్బంధ ప్రాథమిక విద్యా విధానాన్ని అమలుపరచడం ద్వారా మూడవ లోపాన్ని తొలగించడానికి మన ప్రభుత్వం తీవ్ర కృషి సల్పుతోంది. ఆడ పిల్లలకు చదువులు కొంతస్థాయివరకు (అదమం ఎస్.ఎస్.యల్. సి.) అయినా ఉండడం చాలా అవసరం. పెళ్ళయి పేరంటాలకు వెళ్ళే ఆడపిల్లలకు మగపిల్లలతోపాటుగా పెద్దపెద్ద చదువులు అనవసరం. తమ పిల్లలమీద మక్కువచే పెద్దపెద్ద చదువులు ఆడపిల్లలకు తలిదండ్రులు చెప్పించి, వారి చదువులకి తగిన ప్రోత్సాహాన్నిస్తే ఆ పిల్లలు పెళ్ళిమీద ఆశ వదులుకోవాలి. ఆ తండ్రి ఎన్ని చెప్పుల జతలు కొన్నా, తాను చిన్నతనంనుంచి వెనకేసిన ఎంతధనాన్ని కట్నంకింద వెచ్చించదామనుకొన్నా వారికి సంబంధాలు కుదరడం,



టేబిల్ క్లాత్‌కు డిజైన్
— సుహాసిని, రాజమండ్రి.

ఆ సంబంధం స్థిరమై కార్యరూపం పొందడం అంత సులభం కాదు. కనీస విద్యార్హత లేని (తలిదండ్రులు చెప్పించక) పిల్లలను ఒక ఆయ్యచేతిలో పెడితే ఆపిల్లలు భర్తే కణ్యంగా భావించవలసి వస్తుంది. వారిలో ఆత్మవిశ్వాసం నశిస్తుంది. భర్త ఇష్టా ఇష్టాలకు నిర్బంధంగా తలఒగ్గుతూ తమకీ తామూ ఏ వ్యక్తిత్వం లేనివారై భర్త చేతిలో బానిసలౌతారు. ఆ భర్త ఖర్మం చాలక మరణిస్తే ఆ స్త్రీకి పిల్లలుంటే ఏ గుయ్యో, గొయ్యో అశ్రయ మౌతుంది. "పాన రాకట ప్రాణ పోకట" తెలీవని పెద్దలు ఏనాడో చెప్పారు. పూర్వం ఆ తరవారింటికి పిల్లని పంపించేప్పుడు ఆ పిల్ల వంటిమీద పై ఉద్దేశ్యంతోనే బంగారం పెట్టేవారు. ఇప్పట్లో 14 క్యారెట్ల బంగారం కొనేకంటే రోల్డుగోల్డు మంచిదని ఆ నగలనే పిల్లల మెడలనిండా అలంకరించి తమ భారం తీరిపోయిందని ఒక ఎస్.ఎస్. ఎల్.సి. పాసవని వ్యక్తిచేతిలో పెడుతున్నారు.

పురుషుని నీడ లేనిదే స్త్రీ జీవితానికి సార్థకతలేదు. పురుషుని చేరువలోనే స్త్రీ జీవితం వికసించి పరిమళిస్తుంది మాతృత్వం పొందడంలోనే స్త్రీకి సృష్టితో ఏంతో ఆనందముంది, సంసారానికి ఎంతటిదైనా, ఎలాంటిదైనా, ఆహారం కల్గినా తట్టుకొని ధైర్యంగా నిలబడగలిగేశక్తి వారు చదివిన చదువు తప్పించి మరే బంధువులుగాని, స్నేహితులుగాని ఇవ్వలేరు. పెద్ద చదువులు చెప్పించడంవలన దేశం అభ్యున్నతిని సాధించినా ఆ కన్యలు ఆజన్మాంతం కన్యలుగా తలిదండ్రులకు సేవ జేస్తూ ఉండవలసిన అగత్యం నేడు ఏర్పడింది. దీనికి కారణాలు: 1. పిల్ల చదువుమీదే తలిదండ్రుల ధనం చాలా మొత్తం ఖర్చయిపోతుంది. (2) వారి వయసు ముదరడమునుంచి (మన్పటం నుంచి!) కట్నం లేకుండా వరుడు దొరకడు. (3) పిల్ల చదువుకి తగిన డిగ్రీ కలిగిన వ్యక్తి దొరకడం పిల్లతండ్రి కానుకగా (కట్నంగా) వరునికి ఇవ్వవలసిన మొత్తం (పెండ్లిన్నాళ్ళు) కొరుకు డిమాండు (ప్రకారం) సమకూర్చడం జరగడం సమాంతరరేఖలు ఎంతదూరం పొడిగించినా కలవవనే విషయాన్ని జ్ఞప్తికి తెస్తాయి. వివాహమనేది ఒక పవిత్రబంధమని, దానిని తనంతో కొనలేమనే ఇంగిత జ్ఞానం వరుల దృక్పథంలో కల్గినప్పుడే వారు హృదయ పూర్వకంగా (లాంచనాలని లాగకుండా) కట్నాన్ని ఆశించరు. (4) ఏ స్త్రీ కయినా తనకంటె తక్కువ విద్యార్హత కల వ్యక్తిని చేనుకోవడం ఇష్టముండదు. ఉన్నా సంఘం వారిపై చిన్నచూపు చూస్తుంది.

పెద్ద చదువులు తమ పిల్లలకు చెప్పించడంలో తల్లిదండ్రులు సాధారణంగా ఎదుర్కొనే ముఖ్య సమస్య చదవేశానికి నేడు ఉన్నట్టిదే! అదే! ఆర్థిక సమస్య ధరలు పెరిగిపోతున్నాయి. జనాభా పెరిగిపోతోంది. కుటుంబమంతా కుటుంబ పెద్ద (తండ్రి) మీదే ఆధారపడుతూ ఉంది. అతను తెచ్చిన నాలుగు జీతపు రాళ్ళతో సంసారాన్ని నెట్టుకురావాలి. కడుపునిండుగా భోజనం కరవైపోతున్న కాలమిది. ఎంత జీతం తెచ్చినా తిండికే అయిపోతుంటే పిల్లలకి పెద్ద చదువులు చెప్పించడం తలిదండ్రులకు కష్టమా?

— కంభంపాటి అనంతరామం.

మెట్రిక్ వరకు చదువు అవసరం

పూర్వం ఆడ పిల్లలు కొద్దిపాటిగా చదివేవారు. అప్పటిలో అంతే చాలు అనుకొనేవారు. ఎందుకనగా ఉత్తరం వ్రాయడం, వాకలి పద్దు వ్రాయడం వస్తే సరిపోయేది. ఇప్పుడు స్త్రీ విద్య అంతకంతకు ఎక్కువ అవసరమగుతున్నది. ఈ రోజులలో స్త్రీలే ఎక్కువగా యింటి పనులు, బజారు పనులు చూచుకొనవలసి వస్తున్నది. అంతేకాక ముఖ్యంగా పిల్లల చదువుకు అది అవసరం. పిల్లలు సరిగా చదువుతున్నారో లేదో చూడ

ఆడపిల్లల పెళ్లివిషయంలో

ఎక్కువ చదివినకొద్ది ఎదురయ్యే సమస్యలు

ఈ రోజులలో ఆడపిల్లలకు కొద్దిపాటి చదువులు చాలు, ఎక్కువగా చదివినందున చాల బాధలు కలుగుతున్నాయి. ఆడపిల్ల ఎంత చదువుకున్న ఎంతకాలానికైనా ఎవరికో భార్య కావాల్సిందే! ఈ పరిస్థితులలో కట్న సమస్యలలో, యీ అత్యయిక పరిస్థితులలో పెద్ద చదువు చదువవలసిన అవసరం లేదనా వుద్దేశ్యం. పెళ్లిఅయిన తర్వాత భర్త, సంసారం, వ్యవహారాలు పిల్లలతోనే సరిపోతుంది. ఎక్కువగా ఆడపిల్లలు ఎంత చదివినా పెళ్ళి అయ్యేవరకే. అయిన తరువాత ఎటుతిరిగి చదువు సాధ్యంకాదు. సంసారం చక్కదిద్దుకునే చదువు అంటే ఎస్. ఎస్. ఎల్.సి. లోపు చాలు. ఆ తరువాత ఎంత విజ్ఞానమన్నా, ఏమైనా ఇంట్లో వుండే సాధించవచ్చు. పెద్ద చదువులు చదువాలంటే అందరికీ సాధ్యంకాదు. ఆడపిల్లలు బి. ఎ., ఎం. ఎ., లేక ఎం. బి. బి. ఎస్. చదివినా కట్నాలు ఇవ్వడం తప్పదంలేదు. అదీకాక అమ్మాయి చదువుకున్న దానికంటె పై డిగ్రీ వారే కావాలి గాని చదువు తక్కువ వారు పనికిరారు.

బాగా డబ్బు గల వాళ్ళు తప్పితే మామూలు కుటుంబాలలో అంత పెద్ద చదువులు చదివే వారు వుండరు. ఈ రోజులలో అమ్మాయిలు పెద్ద వాళ్ళయిన తరువాత రెండు మూడేళ్ళు పెళికి తే గాని పెళ్ళిళ్ళు కావడంలేదు. ఏదైనా కొద్దిపాటి చదివిన ఆడపిల్ల కూడా ఇంట్లో కూర్చోని ఎంత విజ్ఞానమన్నా సంపాదించవచ్చునని నా వుద్దేశ్యం. ప్రతివారికీ చదవాలని వుంటుంది. అవకాశం కుదరక కొందరు, డబ్బు లేక కొందరు, సరైన వసతులు లేక కొందరికి చదువు సాగడం లేదు.

పెద్దగా నదివితే గొప్ప రచయిత్రిలు అవుతారనుకొనడం అవివేకం. సంవత్సరాల తరబడి కాలేజీలో చదివినంతమాత్రాన విజ్ఞానం వస్తుందనుకోవడం పొరపాటు, ఆడపిల్లలు యింటి దగ్గర కాలం వ్యర్థపుచ్చుతూడా మంచి పుస్తకాలు చదివితే ఎంతైనా విజ్ఞానంవస్తుంది. చదువుకున్న దగ్గరనుంచి వుద్యోగం చెయ్యాలని వుంటుంది. ఉద్యోగం చేస్తున్న దగ్గరనుంచి ప్రమోషన్లు కావాలని. ఏది చేసినా కొంత మంది నోట్లో వడక తప్పదు. భర్త చేత చీవాట్లూ తప్పవు. అందరకు యిలాగే జరుగుతుందని నేను చెప్పలేను.

మధ్య తరగతి కుటుంబాల వారికి మగ పిల్లలకు చదువు చెప్పించడమే గగనంగావుంది. అటువంటప్పుడు ఆడపిల్లలకు ఏమి చెప్పించగలుగుతారు. అసలే యిప్పటికే నిరుద్యోగ సమస్య తీరని సమస్యగా పరిణమించింది. దీని పరిష్కారానికి ప్రభుత్వంవారు అనేకప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నారు. అనేకరకాల కొత్త పద్ధతులు వుద్యోగాలకోసం ప్రవేశ పెడుతున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఆడపిల్లలకు పెద్ద చదువు అనవసరం. పెళ్లి అయిన తరువాత భర్త, సంసారం దిద్దుకునే చదువు వుంటే చాలు. భార్యా, భర్త యిద్దరు సంపాదించినా అంత బర్చు వుంటుంది. పొదుపుగా సంసారాన్ని సరిదిద్దుకుంటే బాగా. వారి

శ్రీమతి
కొమ్మూరి
అరుణకుమారి

జీవితాలే సుఖమయమవుతాయి. అదే చదువుకున్న అమ్మాయి అయితే తానూ సాయంకాలం పార్కుకు వెళ్ళాలని, స్నేహితురాండ్రని, తనకు తానుగా లేని గొప్పతనం తెచ్చిపెట్టుకుంటుంది. నేను చదివింది ఎనిమిదవ తరగతి మాత్రమే. తర్వాత ఇంట్లో కూర్చుని చాలా గ్రంథాలు చదివాను. నాకు తీరిక వున్నప్పుడల్లా చదవడం నేర్చుకున్నా. ఇంతకు ముందు నా వ్రాత కూడా బాగుండేది కాదు. రోజు 2,3 పేజీలు కాపీలాగా వ్రాయడం నేర్చుకున్నాను. ఇప్పుడివ్వడే అక్షరాలు కుదురుకున్నాయి. అంతే. మరి ఇంగ్లీషు నేర్చు కుంటున్నాను. పూర్తి చెయ్యాలి మెల్లగా. ఎంత చదువుకున్న స్త్రీలైనా, చదువులేని స్త్రీలైనా, పెళ్లి కాకముందు తల్లిదండ్రులు, పెళ్ళి అయిన తరువాత భర్తే ముఖ్యం.

కాబట్టి కొద్దిదదువు చదివి తీరిక వేళల పుస్తకాలు చదువుకుంటూ ఎంత విజ్ఞానమైనా సంపాదించవచ్చు. సంసారము దిద్దుకోవచ్చు. అందుకే "సాధనమున పనులు సమకూరుధరలోన" అన్నారు పెద్దలు.



దిండు గలేబుకు డిజైన్
—బట్టు భాస్కరమ్మ, జాంద్రపేట.

గృహ వైద్యం:

టైఫాయిడ్

(గత మంగళవారం తరువాయి)

మొదటివారం జ్వరం చాలా గంభీరంగాను, నిగూఢంగాను ప్రారంభిస్తుంది. మొగం నిగారింపుగా కనబడుతుంది. నాలుకమీద దుష్ట పదార్థ మేర్పడి చుట్టూవున్న అంచులు ఎర్రబారతాయి. విరేచన బద్ధక మేర్పడవచ్చు. లేదా అతిసారము ప్రారంభించవచ్చు. పొట్ట ఉబ్బరింపవచ్చు. జ్వరం క్రమగతిని హెచ్చుతుంది. ఇది ఉదయం 99 డిగ్రీలుంటే సాయంత్రం 100 డిగ్రీ లుంటుంది. మరునాడు ఆ నూరు డిగ్రీలు అలాగేవుంది మళ్ళా సాయంత్రానికి 101 డిగ్రీలకు హెచ్చుతుంది. ఈ విధంగా వారాంతమునకు 102 మొదలు 103 వరకు హెచ్చుతుంది. ఉత్తరము ఈ రీతిగా నిచ్చెన మెట్లవలె హెచ్చుతుంది. నాడి ఉష్ణోగ్రతకు సరిపడే వేగముతో నుండక మందగమనంతో వుంటుంది. ఈ లక్షణం ఈ వ్యాధి నిర్ణయమునకు ఉపయోగపడుతుంది. తలనొప్పి, దాహము కొద్దిగా పొదిదగ్గు రాత్రియందు నిద్రాభంగము ఈ వారము లోనే ప్రారంభిస్తాయి. ఇదే సమయంలో ప్లీహము కూడ పెద్దది అవుతుంది. మందలాత్మతి కల్గిన టైఫాయిడ్ మచ్చలు వారాంతమునకు ప్రారంభిస్తాయి. ఈ మచ్చలు గులాబి రంగులో వుంటాయి. తెల్లటి శరీరము మీద చక్కగా కనబడతాయి. ఇవి గుంపులు గుంపులుగా మూడు నాలుగురోజులవరకు వుండి నశించి పోయి మరియొక గుంపు పుడుతుంది. ఇవి రొమ్ము మీదను, పొట్టమీదను ఎక్కువగావుండి కాళ్ళయందు, చేతుల యందు చాల తక్కువగా వుంటాయి. నొక్కిచూస్తే ఇవి కనవడకుండా పోతాయి. ఇవి చాలా తక్కువగా పోస్తాయి. ఒక్కొక్కప్పుడు పదిపండ్రెండుకంటె ఎక్కువ లేకపోవచ్చు. ఈ జ్వరంలో ఈ రెండవ వారం: రోగి చాలా బలహీనపడతాడు. జ్వరం తీవ్రరూపం ధరిస్తుంది. తలనొప్పి కొద్దిగా తగ్గి బధిరత్వ మేర్పడుతుంది. పెదిమలు పగులుతాయి. నాలుకపై వుండే దుష్ట పదార్థము వళ్ళకు చుట్టు కొంటుంది. పొట్ట బాగా ఉబ్బరిస్తుంది. విరేచనములు ప్రారంభించవచ్చు. విరేచనములు పసుపురంగు కలిగి, దుర్వాసనకొడతాయి. ఒక్కొక్కప్పుడు విరేచనములో నెత్తురుండ వచ్చు. ప్లీహము ఇంకా పెద్ద అవుతుంది. నాడి ఉష్ణోగ్రతకు తగినంతవేగం లేకపోయినా నిమిషమునకు 112 మొదలు 140 వరకు ఆహతం లుండవచ్చు. గుండె బలహీనపడిపోవుటచే హృదయాంతర్గత ధ్వనులు చాలా వీరసముగా వుంటాయి. రోగి మగతగా వుంటాడు, శ్వాసకోశము నందు శ్లేష్మము చేరుటచే దాని గమనము వేగముగా వుంటుంది. ఈ వారంలోనే వ్రణలాపం ప్రారంభించి సంధిస్తుంది. ఈ వారాంతమునకు కండరము లన్నీ కరిగిపోయి రోగికి శవాకారమేర్పడుతుంది.

రక్తపరీక్ష: రెండవ వారమునందు సామాన్యంగా ప్రత్యేకపు పరీక్ష చేస్తారు. ఈ శాస్త్రీయ పరీక్షను వైడాల్ రియాక్షన్ అంటారు. ఈ రక్త పరీక్షచేతనే వ్యాధిని మనం నులభముగా నిర్ణయించవచ్చు. ఈ పరీక్ష ప్రత్యేక నిపుణులైన వైద్యులు చేయవలసినదేగాని సామాన్య వైద్యులు చేయలేరు. రక్తములో ఈ వారము నందు విషజీవి, విషజీవిచే తయారగు పదార్థములు పీర విహారముచేస్తాయి. ఈ విషపదార్థమే వైదరీక్షకును, తత్కారణముచే వ్యాధి నిర్ణయమునకును ఉపయోగపడుతున్నది. వ్యాధి నిర్ణయమునకేగాక ఏ దశయందున్నది కూడ తెలియజేయుటకు ఉపయోగపడుతుంది.

మూత్రపరీక్ష:. ఈ వారమునందు మూత్రము శ్వేతధాతువు చేతను, టైఫాయిడ్ క్రిములతోను నిండివుంటుంది.

పురీషము:. రంగుమారుతుంది. ఎక్కువ ఎడుపుగా వుంటుంది. పేయర్సు మచ్చలపుండు నుంచి స్రవించు చీమునెత్తురులతో పమ్మిళిత మగుటయే ఈ ఎడుపునకు కారణం.

మూడవవారం: అన్ని వారముల కంటె ఈ వారము చాలా ప్రమాదకరమైనది. ఈ వారమునందు శరీరమునందలి దోషములన్నిప్రకోపించిపిడుగువలె అతిభయంకరమైన సన్నిపాతదశకు తీసుకొనిపోతాయి. ఉష్ణోగ్రత హెచ్చి రోగి మతి భ్రమించినవానివలె వెర్రి చూపులు చూస్తాడు. ముఖము కళావిహీనమై నేత్రములు గుంటలు పడిపోతాయి. నేత్రముల నుంచి నీరు కారుతుంది. నాలుకయందు వివర్ణము చూపడుతుంది. నాలుకమీద దుష్ట పదార్థము దంతములకు మందముగా చుట్టుకొంటుంది. రోగి నిర్జీవ ప్రతిమలా కనబడతాడు. ఆహార పదార్థములు ఏమియు తీసికొనలేని పరిస్థితి యందుంటాడు, దౌర్బల్యముచే రక్తప్రసరణ మండలము నిర్వీర్యమై పోతుంది. నాడి క్రమముతప్పి ఆఘాతములు అధిక సంఖ్యలో పడిపోయి ఊర్ధ్వమేర్పడుతుంది. సన్నపడిపోతాడు. బట్టలు పీక్కొంటాడు. పైకి ప్రలాపము లేకపోయినా లోపల గొణుగుకొంటాడు. కాళ్ళు చేతులు చల్లబడి, జిగట, చెమటలు ప్రారంభిస్తాయి. శ్వాస హెచ్చును, మల మూత్రాది విసర్జనలో జ్ఞానరహితమై వుంటుంది. మజ్జాతంత్రులు స్రవించిపోయి సమస్త జీవన వ్యాపారములు బందయిపోయి నిర్జీవమైన, అచేతనమైన, శిథిలమైన కంకాళము మాత్రము మిగులుతుంది. ఈ దుర్భరపరిస్థితులలో రెండు మూడు రోజులుండి మరణింపవచ్చు. లేదా వ్యాధి తిరోగమనము పట్ట నార్లవ వారములోనికి ప్రవేశిస్తుంది.

నార్లవవారం: ఇలా అతిభయంకరమైన సన్నిపాతదశనుంచి బ్రతికి బయటపడిన రోగికి జ్వరం ఉదయంపూట క్రమంగా తగ్గనారంభిస్తుంది. సాయంత్రమందు ఇంకా హెచ్చు దశయందుంటుంది. పెద్దదైన ప్లీహముతగ్గిపోతుంది. జ్వరం ఉదయమునందు మామూలుకంటె తగ్గుతుంది. సాయంసమయములందు కొద్దికొద్దిగా హెచ్చుతుంది. రోగి చాలావరకు క్షీణించిపోతాడు. తలవెంట్రుకలు ఊడిపోతాయి. స్వరము పూర్తిగా మారిపోతుంది. మాటయందు గద్గదికము, శైథిల్యము గోచరిస్తాయి. ముఖ లక్షణము ముఖ్యమగుటచే జాగ్రత్తగా ఈ విషయాన్ని పరిశీలించాలి.

రక్తపరీక్ష: కొత్తగా రక్తము తీసి దుర్బిణీయంత్రంతో పరీక్షిస్తే శ్వేతకణములు తగ్గిపోవడం కనిపిస్తుంది. దీనినే లూకోపీనియా అంటారు. ఈ వ్యాధి నిర్ణయమునకు ఇది సహాయభూతమవుతున్నది.

మూత్రము: పసుపురంగుగా గాని లేక ఎర్రగాగాని వుండవచ్చు. శ్వేతధాతువు యెక్కువగా పోతుంది. దుర్బిణీ యంత్రముక్రింత పరీక్షచేస్తే టైఫాయిడ్ సూక్ష్మజీవులు కనబడవచ్చు.

పురీషము: దుర్బిణీలో పరీక్షించి చూస్తే బహుకొద్దిగా సూక్ష్మజీవులు కనబడతాయి. కాని రెండవ, మూడవ వారములందు ఎక్కువగా కనబడతాయి. ఇదే సమయమునందు పేయర్ మచ్చలు ఎక్కువగా ఉబ్బుతాయి.

డాక్టర్
త్రిపురనేని
వెంకటేశ్వరరావు
ఎం. బి. బి. ఎస్.

"మంచిని పెంచుకోవాలి"

శ్రీమతి
టి. లక్ష్మీసుహాసిని

"ఈ లోకంలో చెడ్డవారికి చెడు విషయాలే కనబడుతున్నాయి, మంచి మనుషులకు మంచి విషయాలే కనబడుతున్నాయి. అదే ఆశ్చర్యకరమైన విషయం!"— అని రస్కిన్ చెప్పాడు.

అంటే లోకంలో రెండు రకాల మనుషులున్నారని తెలుస్తున్నది. సత్ప్రవర్తనులు. దుర్జనులు. ఈ రెండు రకాల మనుషులను విభజించుకుంటూ పోతూంటే ఇంకా రకరకాల మనుషులు కనబడతారు.

ఏనుగు లక్ష్మణ కవి ఉత్తమములు. అధములు, నీచులు - అని మనుషులను విభజించారు. దానికి ఎంతో చక్కగా వాటి లక్షణాలు వివరించారు.

కాని మనకు ఇప్పుడు ఎక్కువగా— "ఒకరు అన్నది - మరొకరు కాదు" - అనే మనుషులు ఎక్కువగా వున్నారు. ఒకరు ఒక పార్టీ అంటే-మరొకరు దాన్ని కాదనడం-మరొకటి అంటూ వాగ్వివాదాలు, అవీ దాటి కొట్లాటల వరకు వెళుతూండడం జరుగుతున్నది.

వెనుకటికి "ఇంట్లో నీ పెత్తనం ఏమిటి? నేనుండగా ఆ చెప్పేదేదో-"ఇంట్లో బియ్యం నిండుకున్నాయి" అని ముష్టివానికి నేను చెప్పాలిగాని, నిన్నెవరు చెప్పమన్నారు" అన్న అత్తా కోడళ్ళ కథ జ్ఞాపకానికి వస్తుంది.

ఇందులో "నేను ఇంటి కోడలినిగదా! ఆ మాత్రం అధికారం నాకులేదా?" అని కోడలు, "ఇంటికి పెద్దదాన్నిగదా! నా మాట కాదంటుందా!" అని అత్తగారు. ఇందులో ఎవరు ఎటువంటి వారో నిర్ణయించేది ప్రజలు.

సజ్జను లయితే మాత్రం అందరికీ ఒకే రకమయిన అభిరుచి వుంటుందా? అది వారి వారి ఇష్టాలమీద ఆధారపడిన విషయం.

అంతవరకు ఎందుకు-ఏదైనా ఒక నవల చక్కనిది చదివినప్పుడుకాని-ఒక ప్రఖ్యాత రచయిత్రి కథ చదివినప్పుడుకాని. దానినిబట్టి మనం పొందే అనుభూతి ఎటువంటిది? ఇది ఎంతవరకు మనుషులకు మంచిని ప్రబోధిస్తుంది? ఏ క్రొత్త విషయాలను తెలుపుతుందనే చూడాలి.

ఒక మంచి సినిమా వచ్చిందంటే ఎందువల్ల బాగుంది? లేక ఇంకా ఎలా తీస్తే బాగుండేది? ఏ లోపాలను ఏ విధంగా మారిస్తే మరింత బాగుండేదని యోచించాలి. కొందరు బాగుందంటారు. కొందరు క్లాసు పిక్చర్ అంటారు!

ఇవన్నీ దేనిమీద వస్తున్నాయి? ప్రజలు సినిమాలమీద మోజు చూపుతున్నారు. దాని వల్ల ప్రేక్షకులు ఎంత మంచిని గ్రహించ కలుగుతున్నారు? మంచివారు కళాత్మకంగా ఏదో విషయాన్ని చూచి వాటిని గ్రహిస్తారు.

వీటినిబట్టి మంచివారు మంచి విషయాలనే తెలుసుకుంటారు. అవే వారి దృక్పథంలో మెదులుతుంటాయి. తప్పులను తెలుసుకొని వాటిని విడవడానికి ప్రయత్నిస్తారు.

అందువల్లనే మనం చదివే పుస్తకాలు, మనం చూచే సినిమాలు, మనప్రవృత్తులను బట్టి ఎదుటివారు, విజ్ఞులు మనలను మంచిగానో, చెడుగానో ఇట్టే పోల్చుకుంటారు. మనం ఎవరిమట్టుకు వారమే మంచివారం.

దొంగలకు ఆ వ్యాపారమే మంచిదిగా కనిపిస్తుంది. ఎందుచేత? పెట్టుబడిలేని వ్యాపారం! తానుచేసే ప్రతివనినీ తానే మెచ్చుకుంటాడు.

అలా అనుకుంటేనే సంతృప్తి, ఆనందం వుంటాయి, అది లేకపోతే జీవితం వుండదు.

మన దేశాన్ని గూర్చి బాగా తెలిసిన వారు మంచివారు ఎంతో పవిత్రతూమిగా తలుస్తారు. బుద్ధుడు, ఆశోకుడు, గాంధి, నెహ్రూ మొదలైన మహానుభావులు జన్మించిన ఈ దేశంలో ముందు ముందు ఎంత మంచి భవిష్యత్తు వున్నదోనని తలుస్తారు.

ఎన్ని రకాల రోగాలు వచ్చినా - వాటిని నివారించడానికి డాక్టర్లు ఎన్నో మందులు కనిపెట్టారు, కాని ఇటువంటి వారి మనస్తత్వాలను మార్చే మందులు కనిపెట్టలేక పోయారు!

మనం చూచే కోణాలంతో వింత వింత రంగులు గల ఈ లోకంలో మంచి, చెడూ కూడా కలిసే వుంటాయి. దాన్ని పరిశీలించినట్టయితే రకరకాల రంగులు కనిపిస్తాయి. అదే వింత.

అందువల్లనే "మంచివారు మంచి విషయాలను గ్రహిస్తారు, చెడు వారు చెడు విషయాలను గ్రహిస్తారు, అదే ఆశ్చర్యకరమైన విషయం" అన్నాడు రస్కిన్.

మానవులంతా సత్ప్రవర్తనులుగా యోచించడం అలవరచుకోవాలి. చేస్తున్నది, చేయబోయేది మంచి క

పి.సి.సి.అధ్యక్షులుగా శ్రీ తిమ్మారెడ్డి ఎన్నిక

(1వ పేజీ తరువాయి)

త్వం కలవారని. న్యాయంకోసం అయన తుదివరకు పోరాడగలరని శ్రీ సంజీవరెడ్డి ప్రశంసించారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో రాష్ట్రంలో నూటికి 80 శాతం సభ స్థానాలు కాంగ్రెసు పార్టీ గెలుచుకోవాలన్నది ప్రదేశ్ కాంగ్రెసు లక్ష్యం కావాలని అయన అన్నారు. కొత్త నాయకత్వం క్రింద ఈ లక్ష్యాన్ని సాధించగలరన్న ఆశాభావాన్ని శ్రీ సంజీవరెడ్డి వెలిబుచ్చారు. కొత్త నాయకత్వానికి తమ వొత్తి సహకారాన్ని అందజేయగలనని అయన హామీ ఇచ్చారు.

జమీందారీ ప్రాంతాలలో రైతుల విమోచనకు శ్రీ తిమ్మారెడ్డి గొప్ప సేవ చేశారని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

శ్రీ తిమ్మారెడ్డి దూరాలోచన గల వ్యక్తి అని, ధైర్య సాహసాలు, పౌరవ గల నాయకుడని ముఖ్యమంత్రి కొనియాడారు. అయన నాయకత్వం క్రింద రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కీర్తి ప్రతిష్ఠలు చేకూరగలవని అయన అన్నారు.

శ్రీ ఎన్. టి. పి. పట్టాభి రామారావు మాట్లాడుతూ ఇలా అన్నారు :

"శ్రీ తిమ్మారెడ్డి శక్తికి, యుక్తికి చాలా పేరు గాంచినవారు. అయన నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ చాలా ఉన్నత స్థాయికి వెళ్ళుతుందని ఆశిద్దాం."

శ్రీ తిమ్మారెడ్డి సమాధానం

నాయకుల ప్రసంగాలకు శ్రీ తిమ్మారెడ్డి సమాధానం చెబుతూ, కాంగ్రెసు సంస్థలో సుశిక్షితులైన కార్యకర్తలు అవసరమని అన్నారు. గతంలో స్వాతంత్ర్య పోరాట కాలంలో పెద్దలను అనరించే అదృష్టం యువకులకు లభించినదని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అట్టి అవకాశం లేకపోయినదని అయన అన్నారు.

ప్రవాహ శాఖలో ఉద్యోగులు ప్రభుత్వ కార్యకలాపాలను సమర్థంగా ప్రచారం చేయాలరని అయన అన్నారు. కాంగ్రెసు కార్యకర్తలు మాత్రమే ప్రభుత్వ కార్యకలాపాలను విస్తృతంగా ప్రచారం చేయగలరని శ్రీ తిమ్మారెడ్డి ఉద్ఘాటించారు.

కాంగ్రెసులో చిన్న, పెద్ద కార్యకర్తలు సంస్థ విషయాలలో ఇతోధిక శ్రద్ధతో కృషి చేయాలని, ప్రభుత్వం చేస్తున్న కృషిని గురించికూడా ప్రజలకు తెలియజేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

వివిధ సమస్యలను గురించి చర్చించడానికి త్వరలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశం జరుగుతుందని అయన హామీ నిచ్చారు.

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో ఎక్కువ పంచాయతీలలో కాంగ్రెస్‌పార్టీ గెలుపొందినందుకు హర్షం వెలిబుచ్చుతూ, ఇది గర్వించతగ్గ విషయమని అయన అన్నారు.

ఆహారసమస్యను గురించి ప్రస్తావిస్తూ దానిని రాజకీయ సమస్యగా చేసి మామూలు ప్రజా జీవితాన్ని తలక్రిందులు చేయడానికి కొన్ని శక్తులు యత్నించడాన్ని శ్రీ తిమ్మారెడ్డి గర్హించారు. శాస్త్రానికి తగిన పీటి పాడుదల సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి సరఫరా కలుగజేసిన పక్షంలో దేశంలో ధాన్యం కొరతను శాశ్వతం నిర్మూలించగలదని అయన ఉద్ఘాటించారు.

నాగార్జున ప్రణాళిక పథకాలను కాంగ్రెసు సంస్థ, సమితులు, పరిషత్తులు చర్చించారని అయన సూచించారు.

గుంటూరులో జరగనున్న అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశానికి తగిన విధులను వసూలు చేయాలని, పార్టీలో ఎక్కువ మందిని చేర్చించాలని అయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో సమైక్యాన్ని సాధించడానికి శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి గారలు చేసిన కృషిని అయన కొనియాడారు. రాష్ట్రం అభివృద్ధి తో కృషి చేయవలసిందిగా శ్రీ గోపాలరెడ్డిని శ్రీ తిమ్మారెడ్డి కోరారు.

శ్రీ బ్రహ్మయ్య సేవలకు పి. సి. సి. జోహార్లు

హైదరాబాద్, ఆగస్టు 10— దేశానికి ముఖ్యంగా కాంగ్రెస్ సంస్థకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నిరుపమానమైన సేవను చేశారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు జోహార్లను అర్పించింది.

శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ శ్రీ బ్రహ్మయ్యగారు అనేక ఉత్తమ గుణాలు మూర్తీభవించిన వ్యక్తి అని అన్నారు. అయన "పదవులకు అతీతమైన వ్యక్తి" అని, హుందాతనానికి మిన్న అని, అలాంటివారు దేశంలో చాలా కొద్దిమంది వుంటారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

శ్రీ బ్రహ్మయ్య నాయకత్వాన ప్రదేశ్ కాంగ్రెస్‌లో సమైక్యం, సమన్వయం పెంపొందాయని అయన అన్నారు. శ్రీ బ్రహ్మయ్య సమున్నత వ్యక్తిత్వం కలవారని, అయితే ఇటీవల కాలంలో అయన అరోగ్య పరిస్థితి దెబ్బతిన్నదని, అందువల్ల అయన కనీస విశ్రాంతి అవసరం అనే దృష్టితో కౌన్సిల్ చైర్మన్‌గా చేయడం జరిగినదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

పెద్దల సభకు పెద్దగా చేయడంద్వారా శ్రీ బ్రహ్మయ్యను గౌరవించామని అయన అన్నారు.

అంతకుముందు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ బ్రహ్మయ్య సేవలకు జోహార్లను అర్పించే తీర్మానం ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కాంగ్రెస్ సంస్థలో చిన్న పెద్ద అందరి హృదయాన్ని శ్రీ బ్రహ్మయ్య చూరగొన్నారని, అయన రైతు పెద్ద అని పేర్కొన్నారు.

తీర్మానాన్ని బలపరిచిన శ్రీ ఎన్. టి. పి. పట్టాభి రామారావు మాట్లాడుతూ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బ్రహ్మయ్య విజయాన్ని సాధించి సంస్థకు అపూర్వమైన సేవ చేసి శ్రీయుతులు సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి గార్ల అభినందనలకు పాత్రులైనారని అన్నారు.

కొన్ని భారీ పరిశ్రమల స్థాపన వాయిదా

కేంద్ర మంత్రివర్గానికి ప్రధాని శాస్త్రి సూచన

సామాన్య మానవునికి అవసరాలకు ముందు అధిక ప్రాధాన్యమివ్వాలని సలహా

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

భారీ పరిశ్రమల రంగంలో కొన్ని పథకాల అమలును వాయిదా వేయవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తన మంత్రివర్గ సభ్యులకు సూచించారు.

ఈఏడాది, వచ్చే ఏడాది నిధులను కేటాయించవలసివున్న అన్ని పథకాలపై తాజా పరిశీలన జరపవలసిందిగా కూడా అయన కోరారు.

ఈ పరిశీలనను ఆర్థిక మంత్రి, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు నిర్వహిస్తారు.

శ్రీ శాస్త్రి గతవారంలో తన మంత్రివర్గ సహచరులకు ఒక లేఖనువ్రాస్తూ, సంక్షేమానికి దారితీయగల వర్తితిని దేశం ఎదుర్కొంటున్నదని, అందువల్ల ప్రభుత్వ వ్యయాన్ని గణనీయంగా తగ్గించి, అభివృద్ధి పథకాల ముందు వెనుకలను నిర్ణయించడంలో కలిసిమైన ప్రమాణాలను పాటించవలసి వున్నదని పేర్కొన్నారు.

అయితే దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను విడనాడాలని తాను సూచించడంలేదని అయన స్పష్టం చేశారు.

కేంద్ర ప్రభుత్వంలోని స్టేట్ మంత్రులను ఉద్దేశించికూడా ఈ లేఖ వ్రాయబడింది. లేఖ ప్రతులను రాష్ట్రాల ముఖ్య మంత్రులకు కూడా పంపిస్తున్నారు. లేఖలో సూచించిన విధంగా పథకాల ప్రాధాన్యాన్ని నిర్ణయించవలసిందిగా ముఖ్యమంత్రులకు సూచించారు.

సామాన్య మానవుని ప్రయోజనాలకు ముందు హెచ్చు ప్రాధాన్యాన్ని యివ్వాలని, అంటే అహారం, నివాసం, వైద్య, ఉద్యోగ సౌకర్యాలు మొదలైన విసామాన్య మానవునికి సంబంధించినవని శ్రీ శాస్త్రి తన లేఖలో తెలిపారు.

అధ్యక్షుడు భావిలో ప్రభుత్వ విధానాలు ఈ అవసరాలను తీర్చేవిగావుండాలని అయన వివరించారు.

జంటనగరాలలో అహార పరిస్థితి

పరిశీలనకు 19 వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ అత్యవసర సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 10— జంటనగరాలలో అహార పరిస్థితిని గురించి పరిశీలించడానికి మున్సిపల్ కార్పొరేషన్ అత్యవసర సమావేశం ఆగస్టు 19 వ తేదీన జరుగుతుందని మేయర్ శ్రీ శ్యామారావు ప్రకటించారు.

అహార సమస్యను గురించి చర్చించడానికి కార్పొరేషన్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపక్షాలకు చెందిన 24 మంది సభ్యులు ఒక రిక్విజిషన్‌ను మేయర్‌కు అందజేసిన విషయం పాఠకులకు విదితమే.

సహకార రంగం పథకాల అమలు

పురోగతి పరిశీలనకు కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 10—సహకార రంగంలోని కొన్ని కార్యక్రమాలు పురోగతిని, వాటి అమలులో ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించడానికి కేంద్ర సహకారాభివృద్ధి, సహకారమంత్రిత్వశాఖ సంకల్పించింది.

పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, మైసూరు, కేరళ రాష్ట్రాలలో ఈ పరిశీలన జరుపుకాను.

సాంద్ర వ్యవసాయ ప్రాంతాలలో సహకార సంఘాల అభివృద్ధి, కోపరేటివ్ మార్కెటింగ్, వినియోగదారుల సహకార సంఘాలు, వ్యవసాయ ఆర్థిక పరాయ సంస్థ అందజేసే సహాయం మొదలైనవాటిని గురించి పరిశీలన జరుగుతుంది.

గుంటూరు ఎ. ఐ. సి. సి. మహాసభ

ఆహ్వాన సంఘం

ఏర్పాటుచేసే అధికారం ప్రదేశ్ కాంగ్రెస్ కొత్త అధ్యక్షునికి అప్పగింత

హైదరాబాద్, ఆగస్టు 10— సీనియర్ ఉపాధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షతన ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం నేటి ఉదయం ఇక్కడ జరిగింది.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నిర్యాణంవల్ల ప్రగాఢ సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఇచ్చిన రాజీనామాను ఆమోదించారు. కాంగ్రెసు సంస్థకు సేవానికి శ్రీ బ్రహ్మయ్య చేసిన సేవను ప్రశంసించారు.

గుంటూరులో జరగనున్న ఎ. ఐ. సి. సి. మహాసభ ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయడానికి నేటి మధ్యాహ్నం ఎన్నిక కానున్న అధ్యక్షునికి అధికారం ఇచ్చారు. పి. సి. సి. నియోజకవర్గాలకు తుదిరూపం ఇచ్చే అధికారాన్నికూడా కొత్త అధ్యక్షునికి ఇచ్చారు.

కార్యవర్గ సమావేశానికి కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇతర మంత్రులు హాజరయ్యారు.

బంగాళాఖాతంలో వాయుగుండం

కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో భారీవర్షాల సూచన

మద్రాసు, ఆగస్టు 10 —నేటి ఉదయం బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది. అగ్నేయంగా 200 కిలో మీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకరించి వున్నది.

దీని ఫలితంగా రాగల 24 గంటలలో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలలో భారీ వర్షాలు పడవచ్చు.

తెలంగాణాలో పెక్కుచోట్ల తేలికపాటి జల్లులనుంచి ఒక మోస్తరు వర్షం పడవచ్చు.

యు. పి. కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీ కమలాపతి ఎన్నిక

మరికొన్ని వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9—

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్‌లోని రెండువర్గాల మధ్య సామరస్య సాధనకు జరిగిన సంధానాలు విఫలం కావడంతో ఓట్లను తిరిగి లెక్కించవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఆదేశించారు. ఈ లెక్కింపులో శ్రీ కమలాపతి త్రిపాఠికి 310 ఓట్లు రాగా శ్రీ సి. బి. గుప్తాకు 307 ఓట్లు వచ్చినవి.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుని ఎన్నికలకు పర్యవేక్షకునిగా నియమించబడిన కేంద్రహోంమంత్రి శ్రీనందా 18 ఓట్లుఅనధికారమైనవిగా ప్రకటించిన తర్వాత ఈ ఓట్లను తిరిగి లెక్కించారు. కాంగ్రెస్ అధ్యక్షుని తీర్పును అనుసరించివారిని ఓటింగ్ నుంచి తొలగించారు.

ఎన్నికలలో పాల్గొనరాదని తాను నిషేధించినా, కొంతమంది పబ్లిక్‌దారులు అధ్యక్షుని ఎన్నికలో పాల్గొన్నారని శ్రీ నందా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

ఆ విధంగా ఓటుచేసిన వారి సంఖ్య 18 మంది అని కూడా కనుగొన్నారు. వారిలో 12 మంది శ్రీ సి. బి. గుప్తాకు ఓటుచేయగా. ఆరుగురు శ్రీ త్రిపాఠికి ఓటు చేశారు.

ఎన్నికలు జరగడానికి ముందు మంత్రి వర్గీయులు అక్రమాలకు ఒడిగట్టారని తిరుగుబాటుదారులు చేసిన నిర్యాదును పురస్కరించుకొని అక్కడకు వెళ్ళి శ్రీ నందా స్వయంగా దర్యాప్తు జరిపారు.

1964 మే 12 వ తేదీన జరిగిన ఎన్నిక ఫలితాలనుబట్టి శ్రీ త్రిపాఠి శ్రీ గుప్తా ఎనిమిది ఓట్ల తేడాతో ఓడించారు.

తిరిగి లెక్కింపు జరిగినప్పుడు శ్రీ గుప్తా హామీకుకాలేదు. అది ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.

శ్రీ త్రిపాఠి ప్రతినిధులుగా శ్రీయుతులు అజ్గారాయ్ శాస్త్రి, గోవింద సహాయ్, ఎం. డి. శుక్లాలు హాజరైనారు.

శ్రీ గుప్తాకు ఓటుచేసిన వారిలో అనర్హులుగా ప్రకటించిన 12 మంది వివరాలు: ఆరుగురు పబ్లిక్‌దారులు, ఎన్నికల దాఖలాలో అలస్యంగా చేరినవారు నలుగురు. ఒకరు నాన్-అఫీషియల్ సభ్యుడుకాగా మరొకరు సంస్థ గుర్తించని నియోజకవర్గం నుంచి ఎన్నికైన వ్యక్తి.

నూలుమిల్లుల స్థాపనకు లైసెన్సు పొందిన సంస్థలు

ఆరునెలలలో పని ప్రారంభించకపోతే తీవ్రచర్య తీసికొనాలని శ్రీ సంజీవరెడ్డి సూచన

హైదరాబాద్, ఆగస్టు 9—రాష్ట్రంలో 18 నూలు మిల్లుల స్థాపనకు రెండున్నర సంవత్సరాల క్రితం లైసెన్సులు మంజూరు అయినవని, అవి నెలల కాలంలో అవి ఉత్పత్తిని ప్రారంభించక పోయినట్లయితే తీవ్రచర్యలను తీసికొనడానికి రాష్ట్రప్రభుత్వం యోచించాలని కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు సూచించారు.

మహబూబ్‌నగర్‌లో సూర్యలక్ష్మి నూలు మిల్లుకు అయన ప్రారంభోత్సవంచేస్తూ, 18 మిల్లులకు లైసెన్సులను తన ప్రభుత్వానికి ముందున్న ప్రభుత్వం యిచ్చినదని, లైసెన్సులు పొందిన వాటిలో కొంత మంది రాజకీయ నాయకులుకూడా వున్నారని, పరిశ్రమల అభివృద్ధివట్ల వారికి (రాజకీయ నాయకులకు) ఆసక్తి వున్నట్లయితే పరవాలేదని, లేని పక్షంలో వారు పనిని చేపట్టకుండా, మరొకరు ప్రారంభించకుండా చేస్తే మంచిది కాదని అన్నారు.

అందువల్ల లైసెన్సులు పొందినవారు త్వరలో పనిని ప్రారంభించేట్టు చూడవలసిందిగా ఆయన చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఆఖరునాటికి అరు నూలు మిల్లులు నెలకొంటాయని, వచ్చే జూన్‌లోగా అరుమిల్లులు వస్తాయని, వచ్చే ఏడాది ముగిసేనాటికి మరొక అరు పని ప్రారంభిస్తాయని చెప్పారు.

అయితే వీటిలో ఒకటి రెండు నెలకొనక పోవచ్చునన్న సందేహాన్ని అయన వెలిబుచ్చారు.

"సైప్రస్‌పై దాడులను వెంటనే విరమించాలి"

టర్కీకి భద్రతా సంఘం అధ్యక్షుని విజ్ఞప్తి

న్యూయార్క్, ఆగస్టు 9—

సైప్రస్‌పై విమాన దాడులను, బలప్రయోగాన్ని వెంటనే విరమించవలసిందిగా భద్రతాసంఘం అధ్యక్షుడు నేడు టర్కీకి విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తిని టర్కీ పాటించని పక్షంలో తాము సైప్రస్‌కు సహాయం చేయవలసివస్తుందని గ్రీస్ హెచ్చరించింది. ఇదిలా వుండగా టర్కిష్ జెట్ విమానాలు నేడు తిరిగి వాయువ్య సైప్రస్‌పై దాడులు ప్రారంభించాయి.

భద్రతాసంఘం అధ్యక్షుడు శ్రీ విల్బర్ట్ పిల్సన్ బవరకోట్ ప్రతినిధి శ్రీ అర్సేన్ ఉవర్ మాదవన్‌పై టర్కీకి లాంఛనప్రాయంగా ఒక విజ్ఞప్తివిచేస్తూ సైప్రస్‌పై జెట్ విమానాల దాడులకు, బలప్రయోగానికి వెంటనే స్వస్తి చెప్పాలని కోరారు.

అలాగే నికోసియా ప్రభుత్వం కూడా యుద్ధాన్ని విరమించాలని అయన అభ్యర్థించారు.

తన విజ్ఞప్తిని సెక్రటేరియట్ ద్వారా అంకారా, నికోసియా ప్రభుత్వాలకు తెలియచేయగలనని అయన చెప్పారు.

ఉభయ పక్షాలకు విజ్ఞప్తి చేయడంద్వారా తీర్మానాన్ని ప్రతిపాదించడంగాని, ఓటింగును నిర్వహించడంగాని జరుగలేదు. బవరకోట్టు ప్రతిపాదనకు భద్రతాసంఘంసభ్యులెవరూ అభ్యంతరం తెలుపలేదు.

భద్రతా సంఘం నిన్న రాత్రి అత్యవసరంగా సమావేశమై సైప్రస్ పరిస్థితిని గురించి చర్చించింది. సైప్రస్‌పై టర్కీ దురాక్రమణ ప్రమాదం వున్నదన్న పిర్యాదు విషయంలో తీసికొనవలసిన చర్యపై అంగీకారం కుదరక పోవడంతో ఆ సమావేశం నేటికి వాయిదా పడింది.

సైప్రస్‌పై తమ దేశం దురాక్రమణకు దిగినదన్న ఆరోపణను టర్కిష్ ప్రతినిధి అర్హాన్ ఎరల్ తిరస్కరిస్తూ గత జూలై నెలాఖరుకు నాటికి 7400 మంది గ్రీక్ సైనికులు సైప్రస్‌లో వున్నారని చెప్పారు.

తీవ్ర సంఘర్షణను నిరోధించాలంటే సమితి ముందు గ్రీక్ సైనిక సమీకరణను నిలిపివేయాలని అయన అన్నారు.

శ్రీ విల్సన్ చేసిన విజ్ఞప్తిని అమోదించాలని కోరుతూ బ్రిటన్, అమెరికాలు సంయుక్తంగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ ప్రతిపాదన వివరాలను సభ్యులకు తెలియజేస్తూ విద్రోహ చర్యలను తక్షణమే నిలిపివేయని పక్షంలో కొంది గంటలలోనే ప్రపంచ యుద్ధం ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి వస్తుందని అన్నారు.

గ్రీక్ ప్రతినిధి శ్రీ దిమిట్రి బిట్సోనస్ ప్రసంగిస్తూ భద్రతా సంఘం అధ్యక్షుని విజ్ఞప్తిని టర్కీ పాటించని పక్షంలో గ్రీస్ సైప్రస్‌కు సహాయాన్ని అందజేయగలదని హెచ్చరించారు.

పొమోస్ గ్రామం భస్మీపటలం

నికోసియా, ఆగస్టు 9 — నేటి ఉదయం టర్కిష్ జెట్‌విమానాల దాడికి గురి అయిన గ్రీక్-సైప్రియాట్ గ్రామంపొమోస్‌లో మూడు వంతుల ప్రదేశం నేటి మధ్యాహ్నానికి అగ్నిజ్వాలలతో నిండివున్నదని, మంటలను అదుపులో పెట్టడానికి అగ్నిమాపక దళాల వారు విపరీతయత్నాలు చేస్తున్నారని సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు.

ఈ సంఘటనలో చనిపోయినవారు, గాయపడినవారు చాలా ఎక్కువ సంఖ్యలో వుంటారని అయన అన్నారు.

మనోరా ప్రాంతంలోని టర్కిష్ సైప్రియాట్ స్థావరాలను ఎదుర్కొనడానికి గ్రీక్ సైప్రియాట్ దళాలు గత శుక్రవారంనాడు పొమోస్‌ను తమ స్థావరంగా చేసికొన్నాయి.

టర్కిష్ యుద్ధ నౌక సైప్రస్ తీరంపై బాంబుల వర్షాన్ని కురిపిస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

తమ ప్రభుత్వం కొన్ని దేశాల నుంచి సైనిక సహాయాన్ని కోరినదని ప్రెసిడెంట్ మకారియోస్ ప్రతినిధి చెల్లడించారు.

ఈ దేశాలు రష్యా, తూర్పు, నిరియాలు అయి వుండవచ్చునని ఊహిస్తున్నారు.

టర్కిష్ విమాన దాడులు స్థానిక కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 3.30 గంటలకు ఆగిపోని పక్షంలో ప్రభుత్వ దళాలు ప్రతి టర్కిష్ గ్రామంపైన దాడి చేయగలవని ప్రెసిడెంట్ మకారియోస్ ఇక్కడి అమెరికా రాయబారి ద్వారా వాషింగ్టన్‌కు తెలియజేసినట్లు అభిజ్ఞవర్గాలవారు పేర్కొన్నారు.

శనివారం సంఘటనలో 33 మంది మృతి

టర్కిష్ విమానాలు నిన్న జరిపిన దాడిలో 33 మంది మరణించారని, 230 మంది గాయపడినారని నేడొక అధికార ప్రకటన వెలువడింది.

తిరిగి టర్కీ విమానాల దాడి

అంకారా, ఆగస్టు 9— వాయువ్య సైప్రస్‌లోని గ్రీక్ సైనిక స్థావరాలపై టర్కిష్ జెట్ విమానాలు నేడు దాడి జరిపినవని అంకారా ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

సైప్రస్ రేడియో కూడా ఈ విషయం వెల్లడించింది. రెండు టర్కిష్ యుద్ధ నౌకలు మాన్‌సోరా గ్రామానికి నాలుగు మైళ్ళ దూరంలో లంగరు వేయబడినవని కూడా రేడియో తెలిపింది.

టర్కిష్ విమానదాడులు పోలిస్, వఫీయా మోస్, లిమ్నీయూరియాన్, పొమోస్ గ్రామాలపై కొనసాగుతున్నవని రేడియో వివరించింది

ఈ దాడిలో ఎవరూ చనిపోలేదని రేడియో తెలియ జేసింది.

నిన్న కూల్చివేయబడిన టర్కిష్ విమానంలో కూటంలోని 12 వ పైలట్ విమాన దళానికి చెందినదిగా తేలినదని రేడియో పేర్కొన్నది.

టర్కిష్ పైలట్ విమానాలు ఇతోధికంగా వాయువ్య సైప్రస్‌లోనికి దచ్చి టిర్లీరియా ప్రాంతంపై బాంబుల వర్షం కురిపిస్తున్నవని రేడియో తెలిపింది.

ముగ్గురి ప్రాణాలు తీసిన గాలిపటం

బాధియానా, ఆగస్టు 9— ఒక గాలిపటం నేడిక్కడ ముగ్గురి ప్రాణాలను తీసిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

ఎలక్ట్రిక్ తీగకు పట్టుకొనిపోయిన గాలిపటాన్ని తీయడానికి 12 సంవత్సరాల బాలుడు ప్రయత్నించడంలో ఆ బాలునికి విద్యుద్ఘాతం తగిలింది.

తన కొడుకును రక్షించడానికి ప్రయత్నించిన బాలుని తల్లి కూడా విద్యుద్ఘాతం వల్ల మరణించింది. వారి నిరువురినీ కాపాడడానికి వచ్చిన వారి బంధువు కూడా కరెంటు తగిలి ప్రాణాలను కోల్పోయాడు.

అధిక ధరలకు నిరసనగా సంయుక్త చర్య

ప్రతిపక్ష నాయకుల మధ్య చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9—అధిక ధరలకు నిరసనగా సంయుక్త చర్యను తీసుకొనే నిమిత్తం ప్రతిపక్ష నాయకుల మధ్య ఇక్కడ చర్చలు జరగుతున్నాయి.

సంయుక్త చర్యను ప్రతిపాదించిన పోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా కమ్యూనిస్టు పార్టీలోని ఉభయ వర్గాల నాయకులతోను, జనసంఘం నాయకులతోను సంప్రతింపులు జరిపారు.

బియ్యం, గోదుమలు, తదితర నిత్యావసర వస్తువులను అవసరమయిన ధరలకు విక్రయించేటట్టు వర్తకులను ప్రజలు ఒత్తిడి చేయాలని శ్రీ లోహియా అభిప్రాయపడుతున్నారు.

మితవాద కమ్యూనిస్టు నాయకులుగాని, జనసంఘం ప్రతినిధికాని శ్రీ లోహియాకు ఇంతవరకు ఇచ్చితమైన సమాధానాన్ని యివ్వలేదు. అయితే అతివాద కమ్యూనిస్టులు మాత్రం సంయుక్త చర్యకు చేతులు కలపడానికి సుముఖంగానే వున్నట్టు తెలుస్తున్నది.

"దేశద్రోహులైన" కమ్యూనిస్టులతో చేతులు కలపడంలో తమ పార్టీకివున్న ఇబ్బందులను జనసంఘం ప్రతినిధి వివరించారు.

అలాగే "అభివృద్ధి నిరోధక శక్తులతో" తాము సహకరించడం కష్టమని మితవాద కమ్యూనిస్టులు కూడా డాక్టర్ లోహియాకు చెప్పినట్లు తెలుస్తున్నది.

అందరికీ సంయుక్త సోషలిస్టు పార్టీలో కూడా ఈ సమస్యపై విభిన్నాభిప్రాయాలు వినవస్తున్నాయి.

సోషలిస్టు సమాజ లక్ష్య సాధనకు దీక్షాయుత కృషి

అవసరమని భోపాల్‌లో యువజన కాంగ్రెస్ దినోత్సవ సభలో శ్రీ కామరాజ్ ఉద్బోధ

భోపాల్, ఆగస్టు 9—

ప్రజలు స్వాతంత్ర్య పోరాట కాలంనాటి దీక్షతో కృషి చేసిన పక్షంలో దేశానికి ఎంతో మేలు చేకూరగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నే డిక్కడ ఉద్బోధించారు.

సమాజంలో అన్ని తరగతుల వారి కనీస వసతియవడే నిమిత్తం ప్రజలు విరివిగా అవసరాలనుతీర్చడానికి అవసరమైన సోషలిస్టు సమాజ లక్ష్యసాధనకు అట్టి కృషి అత్యవసరమని అయన అన్నారు.

తొమ్మిదవ యువజన కాంగ్రెసు దినోత్సవ సందర్భంలో మాట్లాడుతూ ఈ ఏడాది ఈ ఉత్సవాన్ని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మృతివల్ల ఏర్పడిన విషాదఛాయలో జరుపుకొనవలసి వచ్చినదని అన్నారు.

శ్రీ నెహ్రూ యువకుల విశ్వాసాన్ని చూరగొన్నారని, శ్రీ నెహ్రూ ఆశయమైన ప్రజాస్వామ్య సోషలిజం సంస్థాపనకు యువకులు కృషి చేయాలని శ్రీ కామరాజ్ ఉద్బోధించారు.

శ్రీ నెహ్రూ కలగన్న ప్రజాస్వామ్య సోషలిజం ఇండియాలో పూర్తిగా స్థాపించబడే వరకు విశ్రమించబోమని యువకులు ప్రతిన బూనాలని అయన అన్నారు.

"ఖద్దరును విరివిగా వినియోగించండి"

చరఖాపై ఆధారపడే నేదప్రజలకాని

తరిగి చెల్లించవలసి వుంటుందని అయన తెలిపారు.

ఎక్కువ వేగంతో ప్రయాణం చేయగల జెట్ విమానాలు అవసరమని ఇండియా చేసిన విజ్ఞప్తిని అమెరికా "అవునని గాని, లేదనిగాని" సమాధానం చెప్పలేదని చావన్ తెలియజేశారు.

ఈ డెలాఖరులోగా తాను రష్యా వెళ్ళనున్నానని, రష్యాతో సంబంధాలకు తాను ప్రాముఖ్యం కలదని అయన చెప్పారు.

పౌకా దళాన్ని విస్తృతం చేసే విషయమై శ్రీ చావన్ ప్రస్తావించి, మన పౌకాదళంలో ఓడలు పాతబడికావడంచేత వాటిస్థానంలోకొత్తవాటిని ప్రవేశపెట్టడం అవసరమని, దీనికితోడు శత్రు ప్రయోజనాల నిమిత్తం, మన దేశానికి ఒక జలాంతర్గామికూడా అవసరమని కాని అమెరికా, బ్రిటన్‌లు ఇండియాకు ఇప్పుడే జలాంతర్గామి ముఖ్యం కాదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినవని అయన పేర్కొన్నారు.

భారత నౌకాదళానికి యుద్ధ నౌకలను నిర్మించడానికి ఇండియా కోరిన సహకారం విషయమై పరిశీలించవలసి బ్రిటన్ ఇప్పుడు అసక్తి చూపుతున్నదన్నారు. బ్రిటన్‌లో సాధారణ ఎన్నికలు ముగిసే వరకు ఈ విషయమై ఏదో ఒక నిర్ణయం జరుగుతుందని చెప్పారు.

ఉత్తర సరిహద్దులలో చైనీస్ సేనల సమీకరణ

కొన్ని వార్తలు అతిశయోక్తులతో కూడి వున్నప్పటికి సరిహద్దులలో చైనీస్ సేనల సమీకరణ కొనసాగుతున్నదని తెలిపారు. చైనావారు సరిహద్దులలో రోడ్లను, విమానాశ్రయాలను విస్తృతం చేస్తున్నట్లు శ్రీ చావన్ పేర్కొన్నారు.

చైనా కొనసాగిస్తున్న సైనిక సమీకరణను గురించి కొలంగో సభ రాయబారులకు ఇండియా వివరించినదా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా శ్రీ చావన్ సమాధానమిస్తూ, కొలంబో రాయబారులు మనకు మిత్రులని. అయినప్పటికి చైనా సేనల సమీకరణను కనిపెట్టి దాటిని యెదుర్కొనడానికి సిద్ధపడడం మన కర్తవ్యమని చెప్పారు.

నిస్సైనిక మండలంలో చైనా సైనిక కార్యకలాపాలు

నిస్సైనిక మండలంలో చైనా సైనిక కార్యకలాపాలను గురించి ప్రభుత్వం ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నదని అయన తెలిపారు.

మరొక ప్రశ్నకు సమాధాన

ప్రతిమునిసిపాలిటీకి ఆడిటోరియం పథకం

ముఖ్యమంత్రి ఆమోదించినట్టు శ్రీ పి.సూర్యచంద్రరావు వెల్లడి

తాడేపల్లిగూడెం, ఆగస్టు 10— ప్రతిమునిసిపాలిటీకి ఒక ఆడిటోరియం వుండాలనే తన పథకాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ఆమోదించినట్టు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ పసల సూర్యచంద్రరావు ఇటీవల ఇక్కడ చెప్పారు.

స్థానిక సంస్కృతీ కళాక్షేత్రంవారు ఇటీవల సన్మానానికి శ్రీ సూర్యచంద్రరావు సమాధానమిస్తూ, అకాడమీకి 150 వేల రూపాయల కేటాయింపు ఆత్మల్పమని అన్నారు.

శ్రీ పురుషోత్తమలాల్ ఫేషియా సభను ప్రారంభిస్తూ, సాంస్కృతిక కార్యక్రమాలలో ఒక భాగమన్నారు. శ్రీ పి. వెంకటస్వామి సభకు సూతన వస్త్రాలు సమర్పించారు. శ్రీయుతులు ఎం. సత్యనారాయణ, ఎం. సత్యనారాయణ హోరావు, డి. బదరీనారాయణరావు ప్రభృతులు ప్రసంగించారు.

కళాక్షేత్ర అధ్యక్షులు శ్రీ నెక్కా అప్పారావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పసల సూర్యచంద్రరాజు బృందం "పాండవోద్యోగ విజయాలు" నాటకం ప్రదర్శించారు.

విద్యా విహీనులకు విజ్ఞాన భిక్ష

రాజమండ్రి వివేక ప్రచార పరిషత్ కృషికి శ్రీ ఆదుర్తి ప్రశంస

రాజమండ్రి, ఆగస్టు 10— ఆర్థిక స్తోమత లేని కారణంగా పుస్తకాలు కొనలేక విద్యాభ్యాసం కొనసాగించలేకుండావున్న బీదవారికి "బుక్ బ్యాంకి" స్థాపన ద్వారా పుస్తకాలు సరవరా చేసి వారిలో విజ్ఞాన జ్యోతిని వెలిగించవేస్తున్న "వివేక ప్రచార పరిషత్" ఉత్తమ కార్యాన్ని నిర్వహిస్తున్నదని సినీ డైరెక్టర్ శ్రీ ఆదుర్తి సుబ్బారావు ఇక్కడ వివరించారు.

శ్రీ ఆదుర్తి రెండవ తేదీన ఇక్కడ మిక్రమ్ హాల్‌లో "బుక్ బ్యాంకి"కి ప్రారంభోత్సవం చేస్తూ, ఈ కృషిని చేపట్టిన వివేక ప్రచార పరిషత్ అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

ఈ సభకు స్థానిక రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ వి. ఎల్. ఎన్. వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ వి. పూర్ణచంద్రరావు పరిచయ వాక్యాలతో కార్యక్రమం ప్రారంభమైనది.

పరిషత్ అధ్యక్షులు శ్రీ వై. వెంకన్న దొర (అడ్వొకేట్) స్వాగతం చెబుతూ పరిషత్ కార్యకలాపాలను గురించి "బుక్ బ్యాంకి" స్థాపనావశ్యకతను గురించి వివరించారు.

పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ సి. కృష్ణమాచారి మాట్లాడుతూ, అజ్ఞానాంధకారాన్ని బాపే విద్యను నేర్చుకోవడంలో అడ్డువస్తున్న బీదరికాన్ని తొలగించడానికి ఈ "బుక్ బ్యాంకి" కొంతవరకు తోడ్పడగలదని, ఈ కృషి జయప్రదం కావడానికి ప్రజలు సంపూర్ణ సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తిచేశారు.

ఈ "బుక్ బ్యాంకి"కి విరాళాల రూపంలో వచ్చిన సుమారు వెయ్యి రూపాయల విలువగల పుస్తకాలను పరిషత్ తరపున శ్రీ ఆదుర్తి స్వీకరించారు.

శ్రీ ఆదుర్తి సుబ్బారావుకూడా ఈ సందర్భంగా 116 రూపాయల్ని విలువగల పుస్తకాలు విరాళంగా ఇవ్వగలనని వాగ్దానం చేశారు.

శ్రీమతి కంబుమర్తి శకుంతల బీద విద్యార్థులకు పంచిపెట్టే నిమిత్తం స్థానికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ పుస్తకాలు అందజేశారు.

పరిషత్ సభ్యుడు శ్రీ కె. హరనాథ్ వందన సమర్పణతో సభా కార్యక్రమం ముగిసింది.

గోదావరిపై రైలు - రోడ్డు వంతెన నిర్మాణం

తిరిగి నిరాహారదీక్ష పాటిస్తానని శ్రీ రామమోహనరావు ప్రకటన

కాకినాడ, ఆగస్టు 10— గోదావరిపై రైలు - రోడ్డు వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులను సమకూర్చలేని స్థితిలో వున్నదని కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖవారు ఇటీవల ఈ వంతెన నిర్మాణం జరగలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష సహించిన శ్రీ ఎం. రామమోహనరావుకు తెలియజేశారు.

ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించవలసినదిగా శ్రీ రామమోహనరావుకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైలు-రోడ్డు వంతెన నిర్మాణానికి కోటి రూపాయలు వ్యయపరచడానికి సంసిద్ధతను వ్యక్తపరచింది.

కేంద్ర రక్షణ శాఖ ఉప మంత్రి కర్నల్ డి. ఎస్. రాజు జోక్యం ఫలితంగా శ్రీ రామమోహనరావు నిరాహార దీక్షను విరమించారు.

గోదావరిపై రైలు-రోడ్డు వంతెన విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించని పక్షంలో తిరిగి తాను వచ్చే నెల 17 వ తేదీనుంచి నిరాహారదీక్ష వహించగలనని శ్రీ రామమోహనరావు ప్రకటించారు.

జనగామలో ఇంటి కప్పుకూలి ఒకవ్యక్తి దుర్మరణం

జనగామ, ఆగస్టు 10 —గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వానలవల్ల మొన్న అయిదవ తేదీ రాత్రి ఇక్కడ గిర్నిముందు ఒక ఇంటి కప్పు కూలి అందులో నిద్రిస్తున్న ఒక వ్యక్తి వెంటనే మరణించాడు.

ఇటీవల వాల్తేర్‌లోని ఆంధ్ర యూనివర్శిటీలో జరిగిన సాంస్కృతికోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి బృందంతో ప్రముఖ సినీ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఇష్టాగోష్ఠిగా సంభాషణలు జరుపుతున్న దృశ్యం

"నేటి విపత్కర స్థితిలో భావ సమైక్య సాధన ఎంతో ముఖ్యం"

కలకత్తాలో ఆంధ్ర సాంస్కృతిక సంఘాల సన్మాన సభలో శ్రీ సంజీవయ్య ఉద్బోధ

కలకత్తా, ఆగస్టు 10— దేశం నేడు విపత్కర పరిస్థితిలో వున్నందువల్ల భావ సమైక్య సాధనకు కృషి చేయడం అవసరమని కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య నొక్కి చెప్పారు.

కలకత్తా, దాని పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ఆంధ్రులకు చెందిన సుమారు 60 సాంఘిక, సాంస్కృతిక సంఘాలవారు తమ గౌరవార్థం నిన్న ఇక్కడ జరిపిన సన్మాన సభలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు.

ఉత్తర సరిహద్దులలో చైనావారు తమ దళాలను సమీకరిస్తున్నందువల్ల దేశభద్రతకు, ప్రాదేశిక సమగ్రతకు ఎట్టి త్యాగాలుచేయడానికైనా ప్రజలు సిద్ధం కావాలని అయన ఉద్బోధించారు.

వివిధభాషలకు చెందిన సాంఘిక, సాంస్కృతిక సంఘాలవారు తమతమ భాషావర్గాల పురోగతికి కృషి చేస్తున్నప్పటికీ, సహనం, పరస్పర సహకారం అవసరమని చెప్పారు.

కలకత్తాలో నివశిస్తున్న ఆంధ్రులు పూర్తి సమైక్యానికి దారితీసే విధంగా స్థానిక ప్రజలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకొనాలని ఉద్బోధించారు.

ఈ సందర్భంలోనే, కొత్తగా ఏర్పాటు చేయబడిన "విశాల కలకత్తా ఆంధ్ర సమితి" సాంఘిక, సాంస్కృతిక సంస్థకు శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు.

ఈ సమావేశానికి పశ్చిమ బెంగాల్ కార్మిక శాఖ మంత్రి శ్రీ బి. ఎన్. సహనా అధ్యక్షత వహించారు.

గుడివాడ కళాసమితి

కొత్త కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, ఆగస్టు 10— స్థానిక వెంకటేశ్వర కళా మందిరంలో గుడివాడ కళా సమితి తృతీయ సర్వసభ్య సమావేశం శ్రీ కతారి సత్యనారాయణరావు అధ్యక్షతను ఇటీవల జరిగింది.

1964-65 సంవత్సరానికి శ్రీ సి. ఆర్. దాసు ప్రతిపాదించగా శ్రీ పామర్తి బలపరచగా, ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

గౌరవాధ్యక్షులు: శ్రీ కతారి సత్యనారాయణరావు. గౌరవ ఉపాధ్యక్షులు: జి. ఎస్. ఆర్. ఆంజనేయులు. శ్రీమతి పువ్వుల అనసూయ. అధ్యక్షుడు: శ్రీ నెరుసు వీరస్వామి. ఉపాధ్యక్షులు. శ్రీ కె. ఎల్. ఎన్. శాస్త్రి. శ్రీమతి జి. కోమల, కార్యదర్శి: శ్రీ ఎన్. చిట్టబ్బాయి చౌదరి, సహాయ కార్యదర్శి: శ్రీ ఎం. సుబ్బారావు, కోశాధికారి: శ్రీ మోటూరి వీరరాఘవయ్య, మరి కొందరు సభ్యులు.

శ్రీయుతులు యర్రోజు మాధవాచార్యులు, కోడూరు అచ్యయ్య, తుమ్మలపల్లి కామేశ్వరరావు గారలను సలహా సంఘానికి ఎన్నుకొన్నారు. తర్వాత మాస్టర్ ప్రసాద్ పార్టీ గానకచేరి జరిగింది. సమావేశానికి ముందు పండిట్ నెహ్రూ మృతికి సంతాపం ప్రకటించారు.

పేరుమోసిన గజదొంగలఅరెస్టు

మొగిలి ఆదినారాయణ, మొగిలి వెంకటేశ్వర్లు అనే ఇరువురు పేరుమోసిన ఎరుకుల దొంగలను బంగారు నగలు, బట్టలు మొదలగు దొంగసొత్తుతోసహా అరెస్టు చేశారు.

గుడివాడ తాలూకా సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వెంకటేశ్వరరావు సహాయంతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. మాధవరావు వీరిని పట్టుకున్నారు.

ఈ దొంగలు గుడివాడలో తొమ్మిది ఇండ్లలోదొంగతనాలకుపాల్పడ్డారు. గుంటూరులో దొంగిలించిన కొన్ని వస్తువులు కూడా పట్టుబడ్డాయి. వీరికి ఒక్కొక్కరికి ఆరుమాసాలు కఠినశిక్ష విధించబడింది.

జూద గృహాలపై దాడులు

బందరు డి. ఎస్. పి. శ్రీ కె. ఎస్. రామారావు, ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. నాగయ్య, పామర్రు, చల్లపల్లి పోలీసు అధికారుల సహాయంతో మూడు జూద గృహాలపై దాడులు జరిపి 345 రూపాయలతో సహా 29 మందిని అరెస్టు చేశారు.

శ్రీ రామారావు, శ్రీ ఆర్. నాగయ్య (చల్లపల్లి) పామర్రు, గుడివాడల సబ్-ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది సహాయంతో క్లబ్‌లు, లాడ్జీలపై దాడులు జరిపి కొందరిని పట్టుకొన్నారు. అరుగురు స్త్రీలతో సహా వారిపై కేసులు నమోదు చేశారు.

గుడివాడ తాలూకా గ్రామోద్యోగుల సమావేశం

గుడివాడ తాలూకా గ్రామోద్యోగుల అత్యవసర సమావేశం రెండవ తేదీన స్థానిక ఉపద్రష్టవారి సత్రంలో శ్రీ హనుమార్ పీర్నీడు అధ్యక్షతను జరిగింది.

1964-65 సంవత్సరానికి రామాపురం గ్రామ మునసబు శ్రీ కాకరాల భాస్కరరావును అధ్యక్షుడుగాను, తమిరిశ అసిస్టెంట్ కరణం శ్రీ యల్లంరాజు హనుమంతరావును కార్యదర్శిగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సంఘాధ్యక్షుడు శ్రీ భాస్కరరావును జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మెంబరుగా ఎన్నుకొన్నారు.

ఉన్నతిన్ సంఘం నివేదిక పూర్తిగా త్రోసివేస్తూ తెనాలిలో ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగీయ సంఘం మహాసభ చేసిన తీర్మానాన్ని బలపరిచారు.

కోరుకొండ ప్రాంతాన భారీ వర్షాలు

ముమ్మరంగా నాట్లు

కోరుకొండ, ఆగస్టు 10— తూర్పు గోదావరిజిల్లా కోరుకొండ పంచాయతీ సమితి ప్రాంతంలో గత మూడు నాలుగు రోజులుగా భారీవర్షాలు పడినందున చుట్టుపట్ల గ్రామాలలో చెరువులు నిండిపొర్లుతున్నాయి. ఇక్కడ వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలకు మెరక, పల్లపు ప్రాంతాలలో ఒకేసారి వరినాట్లు అదును వచ్చినందున తెరపి లేకుండా వున్నారు.

వ్యవసాయ పనులకు ఆడవారికి దినమునకు మూడు రూపాయల కూలి ఇచ్చినను మనుషులు దొరకడంలేదు. ఈ ప్రాంతంలో రెండు వారాలలో వరినాట్లు పూర్తి అవుతాయని అనుకొంటున్నారు. వాతావరణంలో ఆకస్మిక మార్పువల్ల పిల్లలు, ముసలివారు అనారోగ్యంగా వుంటున్నారు.

గోదావరి సెంట్రల్ డెల్టా కొబ్బరికాయల ఉత్పత్తిదార్ల సంఘం

రాజోలు, ఆగస్టు 10— గోదావరి సెంట్రల్ డెల్టా కొబ్బరికాయల ఉత్పత్తిదారుల సంఘం సమావేశం ఇటీవల ఇక్కడ పంచాయతీ కార్యాలయంలో శ్రీ దారపురెడ్డి వెంకట్రామయ్య అధ్యక్షతన జరిగింది.

ఈ దిగువవారిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ నున్న నాగేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి: శ్రీ కస్తూరి వెంకటచలం. డైరెక్టర్లు: శ్రీయుతులు నున్న నారాయణరావు. పొన్నాడ వీరభద్రరావు, దారపురెడ్డి వెంకట్రామయ్య.

హుజూరాబాద్ తాలూకా స్వర్ణకార సంఘం

హుజూరాబాద్, ఆగస్టు 10— హుజూరాబాద్ తాలూకా స్వర్ణకారుల మహాసభ శ్రీ కట్టా రాజశేఖరాచారి అధ్యక్షతన ఇటీవల జరిగింది. హుజూరాబాద్ తాలూకా స్వర్ణకార సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ సి. ఎచ్. రామబ్రహ్మం, ఉపాధ్యక్షుడుగా శ్రీ టి. వెంకటనర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా, ముసిగంటి రామబ్రహ్మం, సహాయ కార్యదర్శిగా శ్రీ ఎం. నాగభూషణం, కోశాధికారిగా శ్రీ ముసగంటి రామనాథంగారలను ఎన్నుకొన్నారు.

రాష్ట్ర శిల్ప పారిశ్రామిక సంఘం చేసిన తీర్మానాలను బలపరుస్తూ, అవసరమైన కొన్ని తీర్మానములను చేశారు.

శిల్పం పనివారికి సహకార రంగంలో పరిశ్రమల స్థాపన

రాజోలు సభలో సూచన

రాజోలు, ఆగస్టు 10— శిల్పం పనివారి కోసం మన్నులు లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాని కి కేంద్రం మంజూరు చేసిందని, తలకు అయిదు వందల రూపాయల వంతున అప్పులు క్రింద వినియోగించదగుతున్న శిల్పం పనివారలకు సహకార రంగంలో అనువైన పరిశ్రమలను స్థాపించి, తద్వారా వారికి జీవనోపాధి కలుగజేయడం శ్రేయస్కరమని, రాష్ట్రంలోగల సుమారు 68 వేల శిల్పం పనివారలకు వివిధ తావులలో వివిధ రకాలైన పరిశ్రమలు స్థాపించుటకు పూనుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ రాజోలు, అమలాపురం, కొత్తపేట తాలూకాలకు చెందిన శిల్పం పనివారల మహాజన సభలో ప్రసంగిస్తూ అఖిల భారత సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వలబాటి అన్నారు.

సభ రాజోలులో శ్రీ వీరభాను పురమండిరంలో శాసనమండలి సభ్యుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షతను జరిగింది. పార్లమెంటు సభ్యుడు, గోల్డు కంట్రోల్ సెలక్టు కమిటీ సభ్యుడు శ్రీ దాట్ల బలరామరాజు ప్రారంభోపన్యాసం మిచ్చారు.

మూడు తాలూకాల శిల్పం పనివారల తరపున రాజోలు తాలూకా సంఘం కార్యదర్శి శ్రీ డి. చిదంబరం సన్మాన పత్రం చదివారు. శ్రీ యుతులు నున్న నారాయణరావు, యర్రాప్రగడ సత్యనారాయణమూర్తి, గోపరాజు సుందరరావు ప్రభృతులు మాట్లాడారు. కొత్తపేట సంఘాధ్యక్షులు శ్రీ వేములంగారం వందన సమర్పణ చేశారు.

రాజోలు సహకార యూనియన్ మహాజన సభ

రాజోలు సహకార యూనియన్ మహాజన సభ కోనసీమ బ్యాంకి బ్రాంచి కార్యాలయమున శ్రీ కనుమూరి సత్యనారాయణరాజు అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు యెనుముల బాపిరాజు, అల్లూరి సత్యనారాయణరాజు, కాశీబొట్ల సూర్యనారాయణమూర్తి, అడబాల సూర్యనారాయణమూర్తి, మామిడిశెట్టి వెంకన్నగారలు డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. తర్వాత డైరెక్టర్ల సమావేశంలో శ్రీ కాశీబొట్ల సూర్యనారాయణమూర్తి అధ్యక్షులుగాను, యెనుముల బాపిరాజు కార్యదర్శిగాను ఎన్నికైనారు.

చిరకాలం యూనియన్ అధ్యక్షులుగా వుండి సహకార రంగానికి సేవచేసిన శ్రీ నున్న నారాయణరావు గారిని అభినందిస్తూ సమావేశంలో తీర్మానించారు. పాలకవర్గం సమావేశంలో శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పాల్గొనలేదు.

చేనేత కార్యకర్త శ్రీ బి. వెంకటనర్సయ్య

జర్మనీలో ఉన్నత శిక్షణ పొంది వచ్చిన సందర్భంలో సన్మానం

హైదరాబాద్, ఆగస్టు 10— హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘం కార్యదర్శి శ్రీ బి. వెంకటనర్సయ్య తూర్పు జర్మనీలో సహకార శిక్షణపొంది, ఇతర విదేశాలు పర్యటించి మొన్న అయిదవ తేదీన తిరిగి వచ్చిన సందర్భంలో కేంద్ర సంఘ కార్యాలయంలో శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షతన అభినందన సభ జరిగింది.

కేంద్ర సంఘాధ్యక్షులు శ్రీ పవారు పీతర్ రావు, "చేనేతోద్యమ పితామహ" శ్రీ గుంటక నర్సయ్యవంతులు, మార్కెటింగ్ అసిస్టెంట్ శ్రీ ఆర్. ఎస్. మహేంద్రకర్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ వెంకట నర్సయ్య స్వయంకృషి, శ్రద్ధాసక్తి, కార్యదక్షతతో ఉన్నత విద్యలతోపాటు ఉన్నత పదవుల నందిపదేశాలకు వెళ్ళి రాగలిగారని అయన ప్రతిభావిశేషాలను ప్రశంసించారు.

శ్రీ వెంకటనరసయ్య తూర్పు జర్మనీలో పొందిన శిక్షణలో ప్రప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై మన గౌరవాన్ని కాపాడారని, నిరంతర కార్యదక్షతతో, ప్రగతి శీలంతో, స్వయంకృషితో పైకివచ్చిన శ్రీ వెంకటనర్సయ్య సవయువకులకు ఆదర్శప్రాయమైన వారని, ఇంకా ఉన్నత స్థాయిలో వారు పనిచేసే అవకాశం వుందని తెలుపుతూ శ్రీ కొండా లక్ష్మణ్ తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

వివిధ శాఖల కార్యకర్తల పక్షంగా పుష్పమాలలు సమర్పించారు. కేంద్ర సంఘం కార్యకర్త పక్షంగా "నేత" పత్రిక ఎడిటర్ శ్రీ పి. వి. రామనరసయ్య సన్మాన పత్రం సమర్పించారు.

తమకు చేసిన గౌరవానికి శ్రీ బి. వెంకటనర్సయ్య చేనేత పెద్దలకు, సహచర కార్యకర్తలకు ధన్యవాదాలు చెప్పి ఉచిత రీతిని సమాధాన మిచ్చారు.

శ్రీ సిహెచ్. సూర్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

ఉదయం బేగంపేట విమానాశ్రయంలో, శ్రీ బి. వెంకటనర్సయ్యకు చేనేత ప్రముఖులు, కార్యకర్తలు మనసైన స్వాగతమిచ్చారు.

మంత్రి శ్రీ చెన్నారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 10- రాష్ట్ర ఆర్థిక పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి రేపు ఇక్కడనుంచి బయలుదేరి విమానంలో ఢిల్లీ వెడతారు. ఆ మరుసటి రోజు ఢిల్లీలో జరిగే చేతివస్తువుల పరిశ్రమల సమావేశంలో పాల్గొంటారు. తిరిగి 17 వ తేదీకి ఇక్కడకు వస్తారు.

విజయవాడలో రజకులకు సదుపాయాలు

మునిసిపల్ చైర్మన్ హామీ

విజయవాడ, ఆగస్టు 10 — శ్రీ లోగవల్లి అప్పారావు సభా భవనంలో ఆంధ్రప్రదేశ్ రజక సేవా సంఘం వారి ఆధ్వర్యమున మొన్న జరిగిన సభకు మునిసిపల్ కౌన్సిల్ కాంగ్రెస్ పక్ష నాయకులు శ్రీ బవనం అప్పల స్వామి అధ్యక్షత వహించారు. సభలో పాల్గొన్న ప్రదేశ్ సంఘం నాయకులు శ్రీయుతులు చింపినాత మీరయ్య, పోతార్లంక సీతారామయ్య, కొత్తపల్లి నరసింహమూర్తి ప్రసంగిస్తూ ఎంతో కాలం నుంచి విజయవాడ పవర్ హౌస్ వెనుక వున్న స్థలంలో వృత్తి చేస్తున్న రజకులను పూర్తిగా నివాసించుటకు ఒక సంవత్సరం నుంచి ప్రయత్నిస్తున్న అధికారుల వర్యను గర్హిస్తూ రజక వృత్తికి తగు రక్షణ కల్పించి పట్టణం నడుమూలలా వృత్తి సదుపాయాలు కలిగించవలయునని, పట్టణంలో గృహ వసతిలేని పేద రజకులకు నివేశన స్థలాలు కేటాయించి, గృహ వసతి కల్పించి సహాయపడవలెనని, పురపాలక సంఘాన్ని కోరారు.

సభాధ్యక్షులు శ్రీ అప్పంస్వామి మాట్లాడుతూ, ఈ కోర్కెలు సమంజసంగాను, శీఘ్రంగాను పరిష్కరించి దగినవిగా వున్నందున తాము యావచ్ఛక్తిని వినియోగించి తగుకృషి చేయగలమని హామీ ఇచ్చారు.

సదస్సు రజకులందరు పెద్ద పూరేగింపుతో మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. బుద్దూన్ వద్దకేగి వారికి శ్రీ పోతార్లంక సీతారామయ్య విజ్ఞాపన పత్రమును సమర్పించగా, వారు వేసంలో ఇప్పటివరకు ప్రదేశ్ సంఘం అధ్యక్షులుగా వుండి, ఇటీవలనే అఖిల భారత రజకుల సేవాసంఘం అధ్యక్షులుగా నియమించబడిన శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు స్థానే శ్రీ చింపినాత మీరయ్యను ప్రదేశ్ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

ప్రదేశ్ సంఘం అధ్యక్షులుగా తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సత్యులమని శ్రీ మీరయ్య అభినందిస్తూ ముందు కార్యక్రమాలలో తమకు తగు సహకారాలు ఇవ్వవలసిందిగా శ్రీ కనుమూరి సాంబయ్య, శ్రీ పోతార్లంక సీతారామయ్యలను సలహాదారులుగా నియమించారు. తరువాత శ్రీ సీతారామయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆకాశవాణి

బుధవారం, ఆగస్టు 12

(శక 1886 శ్రావణ 21)

విజయవాడ

(357.1 మీ 840 కి లో సై)

ఉ॥ 6.30 శుభోదయం, 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే), 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 చతురంగం, 7.30 ఎం. మనోరమ: వయొలిన్, 8.00 అంగ్లంలో వార్తలు, 8.15 లలిత సంగీతం (హైదరాబాద్ నుంచి రిలే). 8.30 హైదరాబాద్ వలె. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం (హైదరాబాద్ నుంచి రిలే), 1.30 గానసుధ, 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 సాంఘీయ వార్తలు 6.15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుంచి రిలే). 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 ఫిల్మ్ సంగీతం, 8.00 ప్రతిజ్ఞ-నాటిక, 8.30 రాగధనం, 9.00 [illegible] 9.25 రామ సంగీత [illegible] లలిత [illegible] వి. లక్ష్మి [illegible] మనోరమ: వయొలిన్, 10.30 [illegible] సమాప్తి.

హైదరాబాద్-ఎ

(49.4 మీ 740 కి లో సై)

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంకీర్తనం (భక్తి పాటలు), 7.30 టి. చౌడయ్య: వయొలిన్, 7.45 డి. శంకరబాయి: ఖయాల్, 8.00 అంగ్లంలో వార్తలు, 8.15 బృందగానం, 8.30 వి. ఆర్. ధనం. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే). 1.00 మహిళా సమాజం, 1.30 పద్మావతి గోష్టి, 1.50 తెలుగులో వార్తలు, 2.20 సుబద్ధ సంగీత్, సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 సాంఘీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం, 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు. 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 చిత్ర సీమ, 8.00 నాటిక (విజయవాడ నుంచి రిలే). 8.30 డి. శంకరాబాయి; ఖయాల్, 9.00 ఆంగ్లంలో వార్తలు. 10.15 డి. శంకరాబాయి: ఖయాల్, 10.30 ఆంగ్లములో వార్తలు, 10.35 వాతావరణ సూచన మన గణ మన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(39.42 మీ 3355 కి లో సై)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, 8.00 హైదరాబాద్ ఎ వలె. మ॥ 11.45 నేతి శ్రీరామశర్మ, 12.30 హైదరాబాద్ ఎ వలె, 1.30 నేతి శ్రీరామశర్మ, 2.00 షేక్ లాలూ సాహెబ్: నాదస్వరం. సా॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 8.30 వి. ఆర్. ధనం, 9.30 హైదరాబాద్ ఎ వలె, 9.45 షేక్ లాలూ సాహెబ్: నాదస్వరం, 10.30 హైదరాబాద్ ఎ వలె. 10.35 వాతావరణ సూచన మన గణ మన; ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ (720 కి లో సై)

ఉ॥ 6.45 మంగళగానం, 7.30 నేదునూరి కృష్ణమూర్తి, 8.00 మధుర గీతం, [illegible] 1.50 గీతమంజరి, 5.30 తాసకీసాంస్: [illegible], 8.00 [illegible] గానాంస్, 8.30 ఎమ్. కణ్ణన్, 9.00 [illegible] 10.30 వాతావ[illegible] [illegible] సమా[illegible]

మద్రాస్-బి

(211.3 మీ 1420 కి లో సై)

ఉ॥ 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వాద్యగోష్ఠి, 7.30 మద్రాస్ ఎ వలె, 8.00 అంగ్లంలో వార్తలు. మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం. 1.00 కదంబం, 1.15 వేణువు క్లారినెట్, 1.30 అంగ్లంలో వార్తలు, 1.40 గీతమంజరి, 1.50 తెలుగులో వార్తలు, 2.00 మధుర గీతం. సా॥ 6.50 కదంబం, 7.00 తెలుగులో వార్తలు 7.15 చిత్రగానం, 7.30 ఎమ్. కణ్ణన్, 7.45 తెనుగు వైష్ణవకవిత, 7.55 శ్రోతల పరిచయం-శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8.00 ప్రతిజ్ఞ-నాటిక, రచన: కె. మన్నెయ్యల ప్రసాదరావు, 8.30 మద్రాస్ ఎ వలె 9.00 అంగ్లంలో వార్తలు, 10.35 మన గణ మన, ప్రసార సమాప్తి.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

1964 ఆగస్టు 14వ తేదీ వరకూ అసలు ధరకే, అనగా యూనిట్ ఒక్కింటికి రూ.10/-కే యూనిట్లను అమ్ముతారు.

ముఖ్యమైన సదుపాయాలు మరియు పన్నులో రాయితీలు

మీరు పెట్టుబడి పెట్టేసొమ్ముకు యూనిట్లు అపూర్వమైన అవకాశాన్ని కలుగజేస్తాయి, ఎందుచేతనంటే వీటిద్వారా ముఖ్యమైన ఈ క్రింది మూడు సదుపాయాలు కలుగుతాయి:

- పెట్టుబడి పెట్టిన మూలధనం సురక్షితముగా వుంటుంది.
- డబ్బువాలసిన వచ్చినప్పుడెప్పుడైనా వీటిని సొమ్ముగా మార్చుకొనవచ్చును.
- సంతులితమైన పెట్టుబడి విధానము ద్వారా లభించే ఆదాయమువలన మీకు నిరంతరాయముగా రాబడి వస్తూవుంటుంది.

ఇదిగాక, యూనిట్ హోల్డర్లకు పన్నులో చెప్పుకోదగిన రాయితీలు లభిస్తాయి.

(ఎ) ఒక యూనిట్ హోల్డరుకు తన యూనిట్ల ద్వారా లభించే ఆదాయము రూ. 1,000/- కేవ అంతకు మైబడివుంటే, అతని ఆదాయపుపన్ను అంచనా వేయడములో అతని మొత్తం ఆదాయమునుండి రూ. 1,000/- ను మినహాయిస్తారు.

(బి) ఒక యూనిట్ హోల్డరుయొక్క మొత్తము ఆదాయమునకు ఈ యూనిట్లద్వారా వచ్చే రూ. 1,000/- ల ఆదాయమును కూడాకలిపినప్పటికీ సూపర్-టాక్స్ కట్టవలసి వస్తే అతని ఆదాయానికి ఈ రూ. 1,000/- నికల పరుగు. ఉదాహరణకు, యూనిట్లద్వారా వచ్చే రూ. 1,000/- ఆదాయముతో సహా మీ సాలుసరి ఆదాయం రూ. 21,000 అయినప్పటికీ, ప్రస్తుతం అమలులోవున్న పన్ను రేట్లనను సరించి, యూనిట్ల ద్వారా వచ్చిన మీ రూ. 1,000/- ఆదాయమునకు సూపర్-టాక్స్‌నుగాని, ఆదాయపుపన్నునుగాని చెల్లించవసరము లేదు.

(సి) మూలములో ఏ ఆదాయపుపన్నూ మినహాయించకుండానే వ్యక్తులకు యూనిట్ ట్రస్టువారు ఆదాయాన్ని సంపుతారు.

ముఖ్యమైన బ్యాంకుల అన్ని బ్రాంచీలలోనూ దేశవ్యాప్తముగా యూనిట్లు లభించగలవు.

యూనిట్లను కొనండి దేశసంపదలో పా

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువు బత్తెం సమస్య

పరిశీలనలో వుండగా ఆందోళనకు పూనుకొనడం అనుచితమని నందా విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

కరువుబత్తెం సమస్యను మొత్తంగా పునః పరిశీలించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్న సమయంలో ఈ విషయమై కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఆందోళన చేయడానికి పూనుకొనడం సమంజసం కాదని కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల, కార్మికుల నిత్యావసర ధరలు పెచ్చుపెరిగివందువల్ల తమకు అదనపు సౌకర్యాలు కలిగించాలని, కరువు బత్తెం పెంచాలని ప్రభుత్వంపై వత్తిడి తేవడానికి ఈ నెల 12వ తేదీన ప్రదర్శనలు, ఉరేగింపులు జరపాలని తీర్మానించిన విషయంపై శ్రీ నందా వ్యాఖ్యానిస్తూ పై విధంగా చెప్పారు.

శ్రీ నందా పి. టి. ఐ. విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, సమ్మెలు, ప్రదర్శనలు చేయడం వల్ల ఉత్పత్తులు కుంటుపడగలవని, ఆహార ధాన్యాలతోనూ ఇతర జీవితావసర వస్తువుల రవాణాకు అంతరాయం కలుగుతుందని, అందుచేత సమ్మెలు, ప్రదర్శనలు బాధ్యతారహితమైన చర్యలని వాపోయారు.

రక్షణశాఖలోని సంస్థలలోను, ఇతర ముఖ్యమైన నిర్వహణలలోను గడువేసి పని నిలిపివేయడానికి అనుమతించినా అది పూర్తిగా అనుచితమైన చర్య కాగలదని చెప్పారు.

ఆహారధాన్యాల ధరలు పెరగడంవల్ల, మధ్యవర్తులు వ్యాపారం నిమిత్తమే సంతలోనే పెద్ద రైతులు మివహా, మిగతా అన్ని వర్గాలవారు దెబ్బతినిగలరని ఆయన చెప్పారు. ఈ కారణంగా ఉద్యోగులు, కార్మికులు కరువుబత్తెం పెంచాలని కోరడం తటస్థించిన మాట వాస్తవమే నన్నారు.

ధరల పెరుగుదల సమస్య క్లిష్టతరమైనదని, దీనిని పరిష్కరించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నదని శ్రీ నందా పేర్కొన్నారు.

తక్కువ వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు కరువుబత్తెం పెంచడం జరిగితీరుతుందని, దీనికి ఇతర సదుపాయాలు చేకూర్చే విషయమై పరిశీలించడానికి ప్రత్యేక సంఘాన్ని నియమించడానికి ప్రభుత్వం ఇటీవలే నిశ్చయించినదని శ్రీ నందా తెలిపారు.

కేంద్ర వేతన సంఘంకూడా ఉద్యోగుల కరువుబత్తెం విషయమై తగు పరిశీలన జరిపి, ఈ ఘనమైన పరిష్కారానికి ఏ చర్యలు తీసుకోవలెనో సూచించినదని ఆయన తెలిపారు. పై అంశాలను దృష్టిలో పెట్టుకొన్న పక్షంలో కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఆందోళనకు పూనుకొనడం తగదని ఆయన అన్నారు

శ్రీ చాలిహా కోహిమా పయనం

గౌహతి, ఆగస్టు 10 —అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నే డిక్కడనుంచి కోహిమా వెడుతున్నారు. శ్రీ చాలిహా నాగభూమి శాంతి సాధన సంఘంలో సభ్యుడుగా వున్నారు.

ఈ సంఘంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్, రివరెండ్ మైకేల్ స్కాట్‌లు కూడా సభ్యులుగా వున్నారు.

నాగభూమిలో శాంతి పునఃస్థాపనకు ఈసంఘం కృషి చేస్తున్నది.

అస్సామ్, నాగభూమిల గవర్నర్ శ్రీ విష్ణుసహాయ్ కూడా నే డిక్కడనుంచి కోహిమా వెళ్ళి శాంతి సంఘం జరిపే చర్చలలో పాల్గొంటారు.

శ్రీ చాలిహా చిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ శాంతిసాధన సంఘం జరిపే చర్చల పురోగతి కాగలదని తాను ఆశిస్తున్నానన్నారు.

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్

(రిజిస్టర్డు ఆఫీసు : 11/820, కంట్రోల్ రోడ్, మచిలీపట్నం)

రాజా వెంగళ్రావు బిల్డింగ్, నెం. 1 లో

ఆఫీసు వసతులు లభ్యమగును

రెండవ అంతస్తులో నాలుగు గదులు (3981 చదరపు అడుగులు) మరియు మూడవ అంతస్తులో మరో నాలుగు (3421 చదరపు అడుగులు) ప్రత్యేకమైనవి వెంటనే లభ్యమగును. అవసరమైనచోట "ఇంటర్నల్ పార్టిషన్" కార్యాలయ నిర్వహణం ద్వారా రెండవ అంతస్తు, మూడవ అంతస్తులను [illegible] విడిగా లభ్యమగు ఇవ్వబడును.

[illegible]

సెంట్రల్ ఆఫీసు, హైదరాబాద్ } టి. ఆర్. భరద్వాజ్, జనరల్ మేనేజర్.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada 2
Editor : Marla Venkateswara Rao

వందమంది మధ్యప్రదేశ్ మాజీ పి. ఎస్. పి. సభ్యులు

కాంగ్రెసులో చేరాలని నిర్ణయం

భోపాల్, ఆగస్టు 10— ప్రజాసోషలిస్టు పార్టీ మాజీ సభ్యులు కాంగ్రెసులో చేరాలని నిర్ణయం గైకొన్నారు. మాజీ సభ్యుల సదస్సులో నిన్న ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

ప్రజాశాంతి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా ఈ సదస్సులో ప్రసంగించారు. సదస్సులో పాల్గొన్న వారిలో దాదాపు వందమంది, మధ్యప్రదేశ్ శాసన సభలోని ఎడుగురు సభ్యులు, ఒక పార్లమెంటు సభ్యునితో సహా కాంగ్రెసు సభ్యత్వాలను పూర్తి చేశారని సదస్సు నిర్వహకులు ప్రకటించారు.

భోపాల్‌లో వున్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నీరి ప్రవేశానికి లాంఛన పూర్వకంగా ఆమోదం తెలిపిన విదవ ఈ విషయాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రాకు తెలియజేస్తారు.

మధ్యప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎన్. పి. శ్రీవాస్తవా నివాస గృహంలో సదస్సు జరిగింది. శ్రీ శ్రీవాస్తవా కూడా కాంగ్రెసు సభ్యత్వానికి దరఖాస్తు పెట్టారు.

లక్నోలో ఈ సంవత్సరం మే నెలలో జరిగిన అఖిల భారత సోషలిస్టు కార్యకర్తల సదస్సులో మధ్య ప్రదేశ్‌లోని మాజీ ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యులు కాంగ్రెసులో చేరడం విషయం నిర్ణయం గైకొనడానికి వీలగా సమావేశాలు జరపాలని నిర్ణయించారు. ఈ నిర్ణయానుసారం లోపాల్ సదస్సు జరిగింది.

మంత్రి శ్రీ ఆళ్లపాటి పర్యటన

హైదరాబాద్, ఆగస్టు 10 — రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి శ్రీ ఆళ్లపాటి పర్యటన ట్రూనయ్య ఈ నెల 15 వ తేదీన ఇక్కడ నిర్వహించే ఆ శాఖ ఉద్యోగుల సమావేశానికి హాజరవుతారు. తరిగి ప్రతినిధులు పాల్గొనగలరు. 19 వ తేదీకి ఇక్కడకు వస్తారు.

క్రియాశీల సభ్యులచే పార్టీ నిధికి విరాళం

ఆరు వేలపైగా వివిధ ఆదాయాలున్నవారు నూటికి ఒకవంతు అందజేయాలని సూచన

భోపాల్‌లో సమావేశమైన ప్రత్యేక కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శుల మహాసభలో తీర్మానం

భోపాల్, ఆగస్టు 10—

సాలీనా ఆరు వేలు, అంతకంటె హెచ్చు ఆదాయంగల కాంగ్రెసు క్రియాశీల సభ్యులు పార్టీ నిధికి నూటికి ఒక వంతు విరాళంగా ఇవ్వాలని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం సూచించింది.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శుల వార్షిక మహాసభ రెండు రోజులపాటు జరిగిన విదవ నిన్న ముగిసినది. ఈ సభకు మొత్తం 70 మంది ప్రతినిధులు హాజరయ్యారు. కాంగ్రెసు సంస్థ వ్యవహారాలను, అధికధరల దృష్ట్యా దేశంలో ఉత్పన్నమైన పరిస్థితిని ప్రతినిధులు వివరించారు.

సభకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ అధ్యక్షత వహించారు.

వచ్చే అక్టోబర్ రెండవ తేదీ నుంచి నవంబర్ 14 వ తేదీ వరకు కాంగ్రెసు సభ్యులను నమోదు చేయించడానికి పెద్దఎత్తున కార్యక్రమం అనుసరించాలని నిర్ణయించారు. నవంబర్ 14 వ తేదీనుంచి బొంబాయిలో కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరం ప్రారంభించాలని నిర్ణయించారు.

భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభలో ఆమోదించిన కాంగ్రెసు నియమావళి సవరణలు కూడా ఆమోదించారు.

భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభలో ప్రతి కాంగ్రెసు సభ్యులు తన ఆదాయంలో నూటికి ఒకవంతు పార్టీ నిధికి ఇవ్వాలని సూచించారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు సభ ఆరు వేల రూపాయలు, అంతకంటే హెచ్చు ఆదాయం గల కాంగ్రెసు క్రియాశీల సభ్యులు సాలీనా తమ ఆదాయంలో నూటికి ఒకవంతు పార్టీ నిధికి యివ్వాలని సూచించారు. ఈ సూచనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈ నెల 18, 19 తేదీలలో ఢిల్లీ సమావేశమైనప్పుడు ఆమోదించవలసి వుంటుంది.

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు సంస్థలోని పరిస్థితిని గురించి ప్రతినిధులు వివరించిన విదవ, పార్టీ కార్యక్రమాలను, వివిధ సమస్యలపైన చర్చ జరిగింది.

నిన్నటి మధ్యాహ్న సమావేశానికి ఖాదీ కమిషన్ అధ్యక్షులు శ్రీ యు. ఎన్. దేబర్, ప్రజాశాంతి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక మెహతా ప్రత్యేక అహ్వానితులుగా హాజరయ్యారు.

ధరల పెరుగుదల సమస్యపై శ్రీ అశోక మెహతా ప్రసంగిస్తూ, ధరల పెరుగుదల స్వల్పాదాయ వర్గాలవారికి పెద్ద దెబ్బ అని అన్నారు. దేశ రాజకీయ స్థిరత్వానికి, ఆర్థిక ప్రగతికి అది ఒక సవాల్ అని అన్నారు.

ప్రత్యేకించి రూపంలో వున్న ఓటర్ల రక్షణ, అభివృద్ధి కార్యక్రమాలపై పెద్ద మొత్తాలను వ్యయపరచడంద్వారా తగ్గించడం సాధ్యపడదని ఆయన అన్నారు. స్వయం పోషక ఆర్థిక వ్యవస్థను సాధించడానికి చేసే ప్రయత్నాల మూలంగా ధరల పెరుగుదల తప్పనిసరిగా వుంటుందని, అందుచేత ఆహారధాన్యాలకు సంబంధించినంత వరకు సమర్థమైన పరిపాలన యంత్రాంగం వుండాలని, కొన్ని కీలక కంట్రోల్స్ కూడ వుండాలని ఆయన సూచించారు.

కంట్రోల్స్ విధించడం వల్ల ప్రజలకు కొన్ని ఇబ్బందులు కలుగవచ్చునని, అయితే కంట్రోల్స్ లేకపోవడం వల్ల మరింతగా ఇబ్బందులు కలుగగలవని శ్రీ అశోక మెహతా వివరించారు.

"సోషలిజాన్ని కోరేవారు కాంగ్రెసుని బలపరచాలి"

ఏకాస్వామ్య పద్ధతుల ద్వారా దేశంలో సోషలిజం సంస్థాపన జరగాలని చిత్తశుద్ధిగా వాంఛించేవారంతా కాంగ్రెసును బలపరచాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ విజ్ఞప్తి చేశారు.

భోపాల్‌లో కాంగ్రెసు కార్యకర్తల సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా సోషలిస్టు తరహా సమాజాన్ని స్థాపించాలని కాంగ్రెసు కృషి చేస్తున్నదని, సోషలిజం స్థాపించడం తమ లక్ష్యమని ప్రకటించిన ఇతర రాజకీయ వర్గాలు కూడ వున్నవని, అయితే నిజంగా వారు ఆ లక్ష్య సాధనకు జరిగే కృషికి విఘాతం కలుగజేస్తున్నారని అన్నారు.

భారత దేశం దారిద్ర్యంలో వున్న తరుణంలో మత సంస్థలు కూడా కాంగ్రెసు ఇచ్చిన నినాదాలను ఇస్తేవని, అయితే వాస్తవంగా ఆ సంస్థలు మాయి ప్రభుత్వ పాలకులకు తోడ్పడినవని అన్నారు. అదేవిధంగా సోషలిజం స్థాపించాలని గోతే పార్టీలు ఆ లక్ష్యానికి అంతరాయం కలుగజేస్తున్నారని అన్నారు. ఏమైన పరిస్థితి స్థిర చిత్తంతో కాంగ్రెసువాదులు ఎదుర్కోవాలని ఆయన అన్నారు.

ఒక దశాబ్దకాలం సోషలిజం సంస్థాపన విషయంలో కాంగ్రెసు విధానాలపట్ల అసంతృప్తి వెలిబుచ్చిన వారు కాంగ్రెసునుంచి విమర్శించారు, అలా వారందరూ తిరిగి కాంగ్రెసులో చేరాలనడం సంతోషదాయకం అనిఅన్నారు.

దోపిడీదారుల నుంచి ప్రజలకు విమోచన

సోషలిస్టు సమాజం స్థాపనకు అవసరం అని కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

ప్రజలను ఆర్థికంగా ఒక వర్గం దోపిడీ చేయడంవల్ల సోషలిస్టు సమాజ లక్ష్యాన్ని సాధించడానికి అంతరాయం కలుగుతుందని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

"ఆగస్టు నెలమీది స్వాతంత్ర్య యోధుల సమైక్య సంఘం" ఆధ్వర్యాన నిన్న ఇక్కడ ఏర్పాటు చేయబడిన సభలో శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు. ఈ సభకు సుమారు వీడు వందల మంది స్వాతంత్ర్య యోధులు హాజరైనారు.

దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న పక్షపాతులు లందరు, దేశంలో సోషలిస్టు సమానా సమాజాన్ని స్థాపించడానికి పునరంకితం కావాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేశారు.

దేశానికి నేడు, విస్వార్థ ప్రజా సేవకుల అవసరమని, ప్రజలను దోపిడీ చేస్తున్న ఒక వర్గాన్ని [illegible] వీరి కర్తవ్యమని ఆయన చెప్పారు

మనదేశంలో లక్షలాది ప్రజల కనీసావసరాలను తీర్చడానికి సోషలిస్టు సమాజాన్ని స్థాపించడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

సోషలిస్టు సమాజాన్ని స్థాపించాలన్నదే భారత ప్రజల లక్ష్యమని ప్రతివారు అంగీకరిస్తున్నప్పటికీ, కొద్దిమంది మాత్రం ఇంకా పాత ఆలోచనలలోనే వున్నారని, ఈ కొద్ది మందిగల వర్గాన్ని మనం ప్రతిఘటించవలసి వున్నదని ఆయన చెప్పారు

కొత్త తరంలోకూడా స్వాతంత్ర్య యోధులు అవసరమే ఎందుకంటే దేశ స్వాతంత్ర్య పోరాటానికికాదు ఆర్థిక దోపిడీ నుంచి ప్రజలను "విముక్తి చేయడానికి" అని శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటించారు

ఈ సమావేశానికి [illegible] శ్రీ రామకిషన్ అధ్యక్షత వహించారు.

ఇతర రంగాలలో [illegible] పురోగమించవలెనంటే, ఆహార రంగంలో ఉత్పత్తులను ఇతోధికం చేయడం అవసరమని కేంద్ర రేడియో, సమాచార శాఖ మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి వివరించారు.

ఇతర దేశాల దిగుమతులపై ఆ దేశం ఎల్లప్పుడూ ఆధారపడలేదని, వ్యవసాయక్షేత్రం ద్వారా అవసరాలను పెంపొందించుకొని ఇతరులపై ఆధారపడకుండా మన భారాన్ని మనమే మోయాలని ఆమె చెప్పారు.

ఇండియా ఆర్థికంగా బలపడవలెనంటే భారీ పరిశ్రమలు అభివృద్ధి కావాలని, దీని నిమిత్తం పుష్కలంగా సాధ్యపడగలదని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి పదిహేను సంవత్సరాలు దాటిన తర్వాత కూడా ఆహార ధాన్యాలకు లోటు వున్నదని, ఇది నిదారకరమైన విషయమని, అందుచేత ఆహార ధాన్యాల ఉత్పత్తులను పెంచడానికి ప్రజలు సర్వవిధాలా కృషి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ రాధా కిషన్ ఉద్బోధించారు.

అంగబలానికి, పావన సామగ్రికి, మాత్రమే పరిమితం కాకుండా ఆర్థికపరమైన సౌకర్యాలను కూడ పెంచవలసిన అవసరం ఉందని, అందుచేత యువజనులు తమ జ్ఞానాన్ని సాంకేతిక, వ్యవసాయ రంగాలలో ఉత్పత్తులను పెంచడానికి తీవ్ర కృషి చేయాలని రామకిషన్ ఉద్బోధించారు.

ఈ సమావేశం జయప్రదం కావాలని ఉప రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, విధాన శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రభృతులు సందేశాలతో సందేశాలు పంపారు.

ఢిల్లీ దుకాణదారుల కొత్త పద్ధతులు

ప్రధాని శ్రీ శాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 10— ధరల పెరుగుదలను గురించి దర్యాప్తు చేయడానికి ఇటీవల కొందరు అధికారులు ఢిల్లీ మార్కెటుకు వెళ్ళగా అనేకమంది దుకాణదారులు బిల్లులు యివ్వడానికి నిరాకరించారని, కొందరు ప్రకటించిన ధరకంటే హెచ్చు చెల్లించాలని కోరారని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మొన్న వెల్లడించారు.

ఇలా అనక్తిదాయకమైన సంఘటనలుకూడా జరిగినవని వాటిని తాను వెల్లడించదలచుకొనలేదని ఆయన అన్నారు.

అగ్గి పెట్టెలను నిర్ణీత ధరకంటె అధనంగా ఒక పైన చెల్లించ వలసినదిగా కొందరు దుకాణదారులు కోరారని ఆయన అన్నారు.

నిర్ణీత ధరలకు వస్తువులు అమ్మవలసిందిగా ఢిల్లీ అధికారులు విక్రయించేటట్టు చేయడానికి ఢిల్లీ అధికారులు జాగరూకతతో సమర్థంగా వ్యవహరించాలని అన్నారు.

హైదరాబాద్ ఆగస్టు 10— చిలకలూరిపేట తపాలు ఇండియా టుబాకో కంపెనీ యజమానులకు, కార్మికులకు మధ్య తలయెత్తిన వివాదాన్ని గుంటూరు కార్మిక న్యాయస్థానానికి ప్రభుత్వం నివేదించింది

లక్షటన్నుల గోధుమలు

పాకిస్తాన్ నుంచి దిగుమతి చేసికొనే విషయమై సంప్రతింపులు

కరాచీ, ఆగస్టు 10— సి. ఎల్. 480 ఒప్పందం కింద అమెరికా నుంచి పాకిస్తాన్ దిగుమతి చేసికొన్న గోధుమలలో మిగిలిన లక్ష టన్నులు ఇండియాకు విక్రయించ మన్నట్లు పాకిస్తాన్ చేసిన ప్రతిపాదనను పురస్కరించుకొని గోధుమ నిల్వలను తనిఖీ చేసే నిమిత్తం భారతీయ లక్షణ్యాధికారి శ్రీ అగర్వాల్ ఇక్కడకు వచ్చారు.

ఆంధ్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన నిల్వల విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎం. సి. అగర్వాల్ మొన్న ఖాల్నాలోని రెండు గోధుమ గిడ్డంగులను తనిఖీ చేశారు.

ఇతర జిల్లాలలోని గిడ్డంగులనుకూడా తనిఖీచేసి శ్రీ అగర్‌వాల్ హరంగోలాలలో ఈనిల్వల నాణ్యాన్ని గురించి తెలియజేస్తారు.

ఖాల్నాలోని గోధుమ నిల్వలు మేలిరకానికి చెందినవని శ్రీ అగర్వాల్ చెప్పారు.

ఈ గోధుమ నిల్వల పట్లయి ప్రతిపాదన విషయమై శ్రీ అగర్వాల్ తో ప్రాథమిక చర్చలు జరిపే నిమిత్తం పాకిస్తాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారి నేడు కరాచీనుంచి ఢాకా బయలుదేరి వచ్చారు.

ఈ ఒప్పందంకింద తూర్పు పాకిస్తాన్‌లో గోధుమల నిల్వల విషయంలో ఇండియా సంతృప్తిచెందిన వాటిని దిగుమతి చేసికొని అమెరికా సి. ఎల్. 480 కార్యక్రమంకింద తర్వాత తనకు లభించే నిల్వలను పాకిస్తాన్‌కు దిగుమతి చేస్తుంది.

సెప్టెంబర్‌లో రాధాకృష్ణన్ రష్యా సందర్శన

మాస్కో, ఆగస్టు 10 — సోవియెట్ ప్రభుత్వం ఆహ్వానంపై ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ సెప్టెంబర్ మొదటి భాగంలో సోవియెట్ యూనియన్‌ను సందర్శించనున్నట్టు నిన్నరాత్రి ఇక్కడ టాస్ ప్రకటించింది.

కేంద్ర ప్రభుత్వం భారీ ఇంజనీరింగ్ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ ఆగస్టు 8వ తేదీన మాట్లాడుతూ, హరిద్వార్ సమీపాన రాజీపూర్‌లో నెలకొల్పుతున్న భారీ విద్యుదుత్పత్తి పరికరాల ఫ్యాక్టరీలో అనుకున్న దానికంటె కొన్ని మాసాలు ముందుగానే 1965 ఆఖరులోగా ఉత్పత్తి ప్రారంభం కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరచినట్టు డెక్కన్ హెరాల్డ్ వార్త.

హైదరాబాద్ కోపరేటివ్ హాలులో నెహ్రూ చిత్రం

కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డిచే ఆవిష్కరణ

హైదరాబాద్, ఆగస్టు 10—దేశం ముందున్న వివిధ కర్తవ్యాలను జయప్రదంగా పూర్తిచేయడానికి ప్రజలు క్రమశిక్షణతో వ్యవహరించాలని కేంద్ర ఉక్కు, గనులశాఖామంత్రి శ్రీ పీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

హైదరాబాద్ సెంట్రల్ కోపరేటివ్ యూనియన్ హాలులో స్వర్గీయ ప్రధాని నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, నెహ్రూ చిత్రపటం లేని ఇళ్ళుగాని దేశంలో లేవని అంటె అతిశయోక్తి కాదని అన్నారు.

"నెహ్రూ మనకిక లేరు. ఆయన చేపట్టిన కార్యక్రమాలను పూర్తిచేయవలసిన బాధ్యత మనపై వున్నది. ఆయన నిర్ణయించిన లక్ష్యం ప్రజాస్వామ్య సోషలిజం సాధించవలసి వున్నది" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

సమస్యలు ప్రదర్శనల ద్వారా పరిష్కరించడం సాధ్యపడదని, ప్రభుత్వాన్ని మరింతగా బలోపేతం చేయడం ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కరించడం జరగగలదని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ కామరాజ్ నిలువెత్తు చిత్రం

బీహార్ ప్రదేశ్ కాంగ్రెసుచే బహూకరణ

పాట్నా, ఆగస్టు 10— బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ తరపున కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్‌కు మొన్న నిలువెత్తు చిత్రపటం బహూకరించారు.

ఈ చిత్రపటాన్ని తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన శరణార్థి చిరంజీవి సుశీల్ కుమార్ చౌదరి బ్రాశారు. ఆ కుర్రవాడు ప్రస్తుతం బీహార్ ప్రభుత్వ ఉద్యోగిగా వుంటున్నాడు.

ఈ బహూమతిని బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాజేంద్ర మిశ్రా కాంగ్రెసు అధ్యక్షునికి యిచ్చారు.

భారతీయ సర్వెంట్స్ అసోసియేషన్, ఆర్థోపెడిక్ విభాగం నేడు సమావేశానికి మహారాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ శాంతిలాల్ షా మానవునికి ఉన్నత జీవితాన్ని ప్రసాదించినవని ప్రారంభోత్సవం చేశారనిహైదరాబాద్ వార్త. ఆయన అన్నారు.

ధరవరలు

విజయవాడ, ఆగస్టు 10—

ధాన్యం ధరలు

75 కిలో గ్రా

నెంబర్లు	40.00
అక్కుబ్బు	41.00
ఇంగారు తీగెలు	46.00

బియ్యం ధరలు

100 కిలో గ్రా

నెంబర్లు	69.00
అక్కుబ్బు	84.00
ఇంగారు తీగలు	78.00

కొబ్బరికాయలు [1000]

జయవాడలో కొత్తవి	190.00
పాతవి	230.00
[illegible] కొత్తవి	145.00
పాతవి	185.00
పామర్రులో కొత్తవి	145.00
పాతవి	185.00
పాలకొల్లులో కొత్తవి	155.00
పాతవి	205.00

బులియన్ మార్కెట్

నెంబర్ 1 కిలో గ్రా	254.00
10 గ్రా	2.55

"సంకుచిత విభేదాలు విస్మరించాలి"

మహమ్మద్ ప్రవక్త దినోత్సవం సభలో పంజాబ్ గవర్నర్ ఉద్బోధ

హైదరాబాద్, ఆగస్టు 10—సంకుచిత విభేదాలను విస్మరించి, మానవ సమాజంలో అందరం సభ్యులమనే భావాన్ని అలవరచుకోవాలని పంజాబ్ గవర్నర్ శ్రీ హనీఫ్ మహమ్మద్ ఇబ్రహీం మొన్న రాత్రి ఇక్కడ ప్రవక్త దినోత్సవం సందర్భంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

మహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను గురించి, ఆయన బోధలను గురించి వివరించిన పిదప, ప్రజలందరి పట్ల ప్రేమానురాగాలతో వ్యవహరించాలనే దివ్య సందేశాన్ని ప్రవక్త ప్రచారం చేయడానికి అష్ట కష్టాలు అనుభవించారని అన్నారు.

మన బోధలను నేడు మరింత దీక్షతో అనుసరించాలని, బాహ్య కొట్టాలకోసం మానవాళి తపించి పోతున్నదని, మనం రాగాలతో వ్యవహరించాలనే దివ్య సందేశాన్ని ప్రవక్త ప్రచారం చేయడానికి అష్ట కష్టాలు అనుభవించారని అన్నారు.

కోరమండల్ గ్రోమోర్

gromor

అమోనియం ఫాస్ఫేటు

20% నత్రజని
20% భాస్వరామ్లము

★

ఈ ఎరువు

వాడు పద్ధతులకు, ఏజన్సీ వివరములకు
యీ దిగువ అడ్రసుకు వ్రాయండి :

★

మెసర్సు: ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్.,

ఫర్టిలైజర్ డిపార్టుమెంటు
నెం. 66, రాష్ట్రపతి రోడ్. పోస్టుబాక్సు నెం. 53
సికిందరాబాదు - ఆం. ప్ర.